జాతీయ ప్లీనరీలో వెంకటేశ్‌గౌడ్



నవతెలంగాణ–చౌటుప్పల్

ఈ నెల 22,23 తేదీల్లో న్యూఢిల్లీలోని టాల్‌కటోరా స్టేడియంలో నిర్వహించిన ఐఎన్‌టీయూసీ 33వ జాతీయ ప్లీనరీ సమావేశాలకు డివిజన్ అధ్యక్షులు లగ్గోని వెంకటేశ్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఐఎన్‌టీయూసీ ఎల్లవేళలా కార్మికులకు అందుబాటులో ఉండి వారి హక్కుల సాధన కోసం కృషిచేస్తుందని తెలిపారు. సమావేశాలలో సంఘం జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్‌రెడ్డి పాల్గొన్నారని తెలిపారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శుక్రవారం 24 ఫిబ్రవరి 2023

భూ సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ– రాజాపేట



పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి రైతు ఇబ్బందులను తొలగించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, రైతులు, తదితరులు ఉన్నారు.



అమ్మో కుక్క... పీకేస్తుంది పిక్క!

- ప్రతి వీధిలోనూ పదుల సంఖ్యలో కుక్కలు
- చిన్నపిల్లలు, మహిళలు, బాటసారులపై దాడిచేస్తున్న వైనం
- వ్యర్థాలతో అనర్థాలు



అడ్డగూడూరు మండలంలో కుక్కల దాడిలో గాయపడిన మహిళ

బాలుడు ఓ ప్రయివేట్ స్కూల్‌లో చదువుతున్నాడు. గత నెల 28న స్కూల్‌కు వెళుతుండగా వీధి కుక్క కరిచింది. అదే సమయంలో పక్కనే మరో విద్యార్థిని సైతం గాయపరిచింది. మధ్యాహ్నం మరొక్కరిని, సాయంత్రం ట్యూషన్‌కు వెళుతున్న మరో ఇద్దరిని తీవ్రంగా గాయపరిచింది. ఒక్క రోజే ఐదుగురు విద్యార్థులు కుక్కకాటుకు గురై ఆస్పత్రి పాలయ్యారు. ఈ పరిస్థితి ఒక్క నల్లగొండజిల్లా కేంద్రంలోనే కాదు... ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిత్యం నెలకొంటుంది. ఇలాంటి ఘటనలు వెలుగు చూస్తున్నవి కొన్ని...వెలుగులోకి రానివి మరెన్నో...

నవతెలంగాణ–నల్లగొండ

పల్లె, పట్టణం అనే తేడా లేకుండా వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీధుల్లో సంచరిస్తూ స్థానికులను బెంబేలెత్తిస్తున్నాయి. కాలినడకన వెళుతున్న వారే కాదు... పశువులు, మేకలు, గొర్రెలు, ద్విచక్ర వాహన చోదకులు సైతం కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడుతున్నారు. కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగింది. గడిచిన మూడు నెలల్లో వెయ్యి మందికిపైగా కుక్కకాటుకు గురయ్యారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వారం క్రితం పట్టణంలోని చికెన్ మార్కెట్, చాపల మార్కెట్ ప్రాంతాల్లో కుక్కలు బీభత్సం సృష్టించాయి. రెండు రోజుల వ్యవధిలో ఎనిమిది మంది పిక్కలను పీకేశాయి.

ఇక ద్విచక్ర వాహనాల వెంట పడుతూ బెంబేలెత్తిస్తుండడంతో పలువురు ప్రమాదాలకు గురైన ఘటనలూ కోకొల్లలుగా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని ప్రకాశం బజార్ చాపల మార్కెట్, దేవరకొండ రోడ్డు, బీటీఎస్, హౌసింగ్ బోర్డ్ , గొల్లగూడ, వీటి కాలనీ, పద్మావతి కాలనీ, బోయవాడ, శ్రీనివాసనగర్ కాలనీ, పానగల్ రోడ్డు ఎల్లమ్మ గుడి టెంపుల్, తదితర ప్రాంతాలలో కుక్కకాటు బాధితుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. యాదాద్రిభువనగిరి జిల్లాలో ఆలేరు, అడ్డగూడూరు ఇతర మండలాల్లో కుక్కల బెడద అధికంగా ఉంది. అడ్డగూడురు మండలంలో మహిళలను వీధికుక్క కరవడంతో తీవ్రంగా గాయపడింది. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంఘటనలు జరుగుతున్నాయి. కుక్కల నియంత్రణ, సంరక్షణ కోసం రూ. లక్షలు ఖర్చు చేస్తున్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో ఆ దిశగా



చర్యలు చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వ్యర్థాలతో అనర్థాలు...

పట్టణ, గ్రామీణ, నగర ప్రాంతాల్లోని పలు చికెన్ సెంటర్ నిర్వాహకులు వ్యర్థాలను రోడ్డు పక్కన ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. వీటి కోసం పదుల సంఖ్యలో కుక్కలు గుమికూడి పోట్లాడుకుంటూ రోడ్డున వెళుతున్న వాహనదారులను బెంబేలెత్తిస్తున్నాయి. కోడిమాంసాన్ని అధికంగా తినడంవల్ల తరచూ దుష్ప్రభావాలకు గురికావాల్సి ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

బాయిలర్ కోళ్లలో క్యాంపిలోబాక్టర్, సాల్మోనెల్లా, ఎస్చెరిచియా కోలి వంటి బ్యాక్టీరియాలను కలిగి ఉంటాయని, పచ్చి మాంసం, వ్యర్థాలను తినడం వల్ల కుక్కల్లో పలు రకాల వ్యాధులు వ్యాపిస్తాయని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో కుక్కలు విచిత్రంగా ప్రవర్తిస్తూ కనిపించిన వారిపై దాడికి తెగబడుతాయని చెబుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

కేవీ.రమణాచారి(మున్సిపల్ కమిషనర్)



గతంలో పట్టణంలోని చర్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఏబీసీ కేంద్రానికి వీధికుక్కలు తరలించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించేవాళ్లం. కొన్ని నెలలుగా ఈ ప్రక్రియ చేపట్టలేదు. దీంతో ఇటీవల కుక్కల బెడద ఎక్కువైంది. వీటి నియంత్రణకు చర్యలు తీసుకుంటాం.

అందుబాటులో టీకా

డాక్టర్ కొండల్‌రావు (డీఎంహెచ్‌ఓ)



జిల్లాలోని అన్ని ప్రభుత్వాస్పత్రిలు, ఆరోగ్య ఉప కేంద్రాల్లో కుక్క కాటుకు టీకా అందుబాటులో ఉంది. కుక్క కాటు బాధితులు అందుబాటులో ఉన్న ఆస్పత్రిలో టీకా వేయించుకోవచ్చు. కుక్కకాటుకు గురికాకుండా జాగ్రత్త తీసుకోవాలి. కరిచే కుక్కలు ఉంటే ముందస్తుగా వాటికి రేబిస్ టీకా వేయించాలి.



గిరిజన సంఘం బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ–మిర్యాలగూడ

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా మార్చి ఒకటవ తేదీన ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్‌లో జరుగుతున్న బహిరంగ సభకు ప్రజలంతా వేలాదిగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే, ఆహ్వాన సంఘం అధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మిర్యాలగూడ మండలం బోటియానాయక్ తండాలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారానికే అనునిత్యం పోరాటం చేస్తున్న సంఘం తెలంగాణ గిరిజన సంఘమని, రిజర్వేషన్ 10శాతం పెంపులో గాని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆందోళన చేయడంలో తెలంగాణ గిరిజన సంఘం ప్రధాన పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. ఈ బహిరంగ సభకు ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ కేంద్ర కన్వీనర్ బృందాకరత్ హాజరవుతున్నారని చెప్పారు. పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టడానికి ఈ రాష్ట్ర మహాసభల బహిరంగ సభ వేదికగా మారనున్నాయని చెప్పారు. ఈ బహిరంగ సభకు ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రవినాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సైదులు, బానోత్ సువాలీ బాలాజీ, శాఖా కార్యదర్శులు శ్రీను, సత్యనారాయణ, మోతిలాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఈ ఆఫీస్ విధానంపై అవగాహన కల్పించాలి

మొదటగా కలెక్టరేట్‌లో అమలు

కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ –సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో ఈ ఆఫీస్ విధానాన్ని త్వరలో అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ ఆఫీస్ విధానం నిర్వహణ అమలుపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనపు కలెక్టర్ యస్. మోహన్ రావుతో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా కలెక్టరేట్ నందు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేపర్ రహితంగా ఉండే విధానాన్ని జిల్లా అధికారులు, పర్యవేక్షకులు,సిబ్బంది పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ విధానం అమలుపై అధికారులు, సిబ్బందికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తదుపరి జిల్లా కార్యాలయాలలో ఈ ఆఫీస్ విధానం పూర్తి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందని, వెబెక్స్ ద్వారా ట్రైనర్లతో ఫైలింగ్ సిస్టం తదితర అంశాలపై వివరించారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ, పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మూసీ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ– కేతెపల్లి

మూసీ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కాసనగోడ్ బొప్పారం మూసీ గ్రామాల మధ్య ఉన్న రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ మూసీ కుడికాల వెంట ఉన్న మూడో నెంబర్ బ్రాంచ్ కెనాల్ నుండి మూసి ప్రాజెక్టు డ్యాం వద్ద ఉన్న గురుకుల పాఠశాల వరకు పూర్తి బీటీతో రహదారి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2009లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఫలితంగా ప్రభుత్వం మంజూరు చేసిన మూసీ కుడికాల వెంట రహదారిని అసంపూర్తిగా నిర్మించి వదిలేశారని తెలిపారు. నాటినుండి నేటి వరకు రహదారి సరిగా లేక ప్రయాణికులు ,ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మండలంలోని ఇప్పలగూడెం రాయపురం, చెరుకుపల్లి కేతపల్లి, గుడివాడ– కొత్తపేట, కొర్లపాడు– కొత్తపేట గ్రామాల మధ్య ఉన్న లింకు రోడ్లు పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. మండలంలో వివిధ గ్రామాల మధ్య ఉన్న లింకు రోడ్లను అభివృద్ధి చేయాలని లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి మారయ్య , నాయకులు కోట లింగయ్య చెరుకు సత్తయ్య, దుర్గం నాగరాజు, చెరుకు పెద్ద యాదయ్య, సోమయ్య, నీలం సైదులు పాల్గొన్నారు.

సమాజంలో సీసీ కెమెరాలు చాలా అవసరం

- ఎస్పీ రాజేంద్రప్రసాద్



మద్దిరాల

నవతెలంగాణ – మద్దిరాల

సమాజంలో సీసీ కెమెరాలు చాలా అవసరం అని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ డైరీ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, ఫిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. అనంతరం గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, పెండింగ్ కేసు ఫైల్స్, కోర్టు డ్యూటీ విధులను, రిసెప్షన్ విధులు, బ్లూ కోట్ విధులు, పెట్రో కార్ విధులు, కేసుల అంతర్జాల నమోదు, సీసీటీఎన్ఎస్ సిస్టం, సీసీ కెమెరాల పని తీరు, సెక్షన్ విధులు, ఎస్‌హెచ్‌ఓ విధులు, పోలీసు పని విభాగాలు, అమలౌతున్న పని విభాగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాగభూషణం తుగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున మద్దిరాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకన్న, ఎస్సైలు డానియల్, ప్రసాద్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలి

తుంగతుర్తి : శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాలు నియంత్రణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేయాలని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక సర్కిల్ పోలీస్ కార్యాలయాన్ని, వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించి మాట్లాడారు.ఈ మేరకు స్టేషన్లో ఉన్న పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులకు నేరాల నియంత్రణతో పాటు పోలీసులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, సీఐ నాగార్జున గౌడ్, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల ఎస్ఐలు డానియల్ కుమార్, వెంకన్న, ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యావతారంలో ఊరేగిన నరసింహుడు

- వైభవంగా కొనసాగుతున్న ఉత్సవాలు

నవతెలంగాణ– యాదగిరిగుట్ట





యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం నిత్య ఆరాధనల అనంతరం లక్ష్మీనరసింహ స్వామిని మత్స్యావతార సేవలో అలంకరించి యజ్ఞాచార్యులు ఆధ్వర్యంలో ప్రధానార్చకులు, అర్చకబృందం అత్యంత వైభవంగా ఈ వేడుక నిర్వహించారు. భగవానుడు దుష్టశిక్షణ, శిష్టరక్షణార్థం అవతరించిన దశావతారాల్లో మొదటిది మత్స్యావతారమని తెలిపారు. సాయంత్రం ఆలయంలో నిత్యారాధనల అనంతరం స్వామివారిని శేష వహన సేవలో ఆలయ ప్రాకారంలో యజ్ఞాచార్యులు, ప్రధానార్చకులు, అర్చక బృందం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం ఉమామహేశ్వరి బృందంతో వందమంది కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఉచిత వైద్య శిబిరం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కొండపైన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వంశీకృష్ణ ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ నూతన భవన నిర్మాణానికి తీర్మానం

నవతెలంగాణ –నేరేడుచర్ల

మండలంలోని పెంచికల్ దిన్న గ్రామపంచాయతీ భవనం ,శిథిలావస్థకు చేరినందున భవనాన్ని కూల్చివేసి, నూతన భవనాన్ని నిర్మించాలని గ్రామపంచాయతీ పాలకమండలి గురువారం తీర్మానం చేసింది. 1993లో నిర్మితమైన గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకొని పరిపాలనకు అసౌకర్యంగా ఉండడం వలన ప్రభుత్వం నుండి నూతన గ్రామ పంచాయితీల నిర్మాణం కోసందరఖాస్తు చేసుకోగా పెంచికలదిన్నె గ్రామానికి నూతన భవన నిర్మాణానికి అనుమతులు వచ్చాయి. ప్రస్తుతము ఉన్న స్థలము సరిపోవునందున దానికి అనుకొని ఉన్న వల్లంశెట్ల రాజేశ్వరరావు నూతన భవనం నిర్మాణానికి కొంత స్థలాన్ని ఇవ్వాలని కోరగా ఆయన మంచి మనసుతో గ్రామపంచాయతీ కోసం స్థలాన్ని బహుకరించారు.

కౌసల్యమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ–కోదాడరూరల్

కౌసల్యమ్మ మృతి బాధాకరమని బీఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణ పరిధిలోని తమ్మర గ్రామంలో కోదాడ పీఏసీఎస్ డైరెక్టర్ కమతం వెంకటయ్య మాతృమూర్తి కమతం కౌసల్య ఇటీవల కాలంలో మరణించగా గురువారం ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమతం వెంకటయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహిత ద్వారా బాలల సంరక్షణ, హక్కుల పట్ల అవగాహన

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ –భువనగిరిరూరల్



స్నేహిత కార్యక్రమం ద్వారా బాలల సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణ పట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం నాడు భువనగిరి మండలం కూనూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్నేహిత రెండవ విడత అవగాహనా కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమాల ద్వారా బాలలపై హింస, వేధింపులు లాంటి సంఘటనలకు గురి కాకుండా, పౌష్టికాహార ప్రాముఖ్యత, విద్య ప్రాముఖ్యతలపై అవగాహన. కల్పిస్తూ పిల్లలు తమను తాము స్వతాహాగా రక్షించుకునే మార్గాలను విడమరచి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల రక్షణ కోసం తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సమాజంలో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను వాటిని నిరోధించడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు, వాటిని అమలు చేసే విధానంపై అవగాహన పెంపొందించాలన్నారు. బాలల రక్షణలో ఎలాంటి ఉల్లంఘనలు జరుగకుండా నిత్యం పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం చేసినట్టు తెలిపారు. స్నేహిత చిన్న స్థాయిలో ప్రారంభించి ఈరోజు ఇంత పెద్ద స్థాయిలో రూపుదిద్దుకొందని తెలిపారు. ప్రజా ప్రతినిధులతో పాటు తల్లిదండ్రులు భాగస్వామ్యులు అయ్యారని తెలిపారు. అందరి సహకారంతో స్నేహిత రెండవ విడుత అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందు కోసం 17 మండలాలలో 42 టీముల ఏర్పాటుతో 251 ప్యాథమిక పాఠశాలల లోని 17,058 మంది ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి చదివే బాలలకు ఐదు అంశాలు మంచి స్పర్శ, చెడు స్పర్శ, విద్య ప్రాముఖ్యత, పరిసరాలపై అవగాహన, ఇంటన్నెట్ దుర్వినియోగం, ఆరోగ్యకర అలవాట్లు, భౌతిక వ్యాయామం వంటి అంశాలపై విపులంగా చెబుతున్నట్టు తెలిపారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో స్నేహిత రెండవ విడత కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు స్నేహిత అవగాహనా కార్యక్రమాలు వినూత్నంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, జిల్లా విద్యా శాఖ అధికారి నారాయణ రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, గ్రామ సర్పంచ్ అంకర్ల మురళి కృష్ణ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస రావు, సెక్టోరియల్ అధికారి అండాలు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి పులిగుజ్జు సైదులు, సీడీపీఓ రేకల స్వరాజ్యం, ఎంఈఓ నాగ వర్ధన్ రెడ్డి, ఎంపీడీఓ గుత్తా నరేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, స్నేహిత టీం సభ్యులు, బాలబాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎన్‌సీడీ కిట్స్ పంపిణీ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్‌సీడీ (బీపీ, షుగర్) మందుల కిట్స్‌ను మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ బోడ ఎల్లమ్మ, ఉపసర్పంచ్ చిన్నబోయిన నగేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లి పర్వతాలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుల గడువు పెంచాలి

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా, వినతి

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుకు దరఖాస్తుల గడువు పెంచాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డబల్ బెడ్రూమ్ ఇండ్లు అర్హులైన నిరుపేద కుటుంబాల కల నెరవేరే విధంగా అందజేయాలని కోరారు. అర్హులకు కుల ధ్రువీకరణ పత్రం తీసుకోవడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడం, తహసీల్దార్ కార్యాలయంలో వారికి కుల ధ్రువీకరణ పత్రాలు సరైన సమయంలో అందలేదన్నారు. దరఖాస్తు చేసేందుకు గడువు పొడిగించాలని, అర్హులందరికీ కూడా రేషన్ కార్డులు అందజేసి ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఇన్‌చార్జులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పత్తి రైతుల పరేషాన్...

- తగ్గముఖం పట్టిన పత్తిధరలు
- అమ్మలా..వద్దా అనే సందేహం
- ఇండ్లలోనే నిల్వవలు
- రైతుల ఆందోళన



నవతెలంగాణ-పెద్దవూర

వాతావరణ పరిస్థితులను తట్టుకొని ఎంతో కొంత దిగుబడి సాధించినా పత్తి రైతులు పెద్దవూర మండలంలో అమ్ముకోవాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారు. మొన్నటి దాకా గరిష్టంగా రూ.9 వేలు ధర పలికిన పత్తి రోజురోజుకూ తగ్గముఖం పట్టడమే దీనికి ప్రధాన కారణమని రైతులు అంటున్నారు. దీంతో అమ్ముదామా..ఇంకా కొన్ని రోజులు ఆగుదామా అన్న సందేహంలో రైతులు ఉన్నారు. ఇండ్లల్లోనే పత్తి నిల్వలను ఉంచుకొని అనువైన ధర కోసం వేచి చూస్తున్నారు. సీజన్ ప్రారంభంలో క్వింటా పత్తిధర రూ.10వేలు పలుకగా క్రమంగా తగ్గుతుండడం రైతుల్లో ఆందోళన కలిగిస్తుంది. జిల్లాలో 2,25,859 ఎకరాల్లో పత్తి సాగుచేశారు. ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా ఎకరాకు 5 నుంచి 6-8క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చినట్లు రైతులు చెబుతున్నారు. ఈసారి నాసిరకం పత్తి గింజలతో రైతులకు కనీస పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొంది. దిగుబడి తక్కువగా వస్తుండడం, రోజురోజుకూ ధరలు తగ్గుతుండడం రైతుల్లో ఆందోళన కల్గిస్తుంది. ధర తగ్గడంతో ఎవరింట్లో చూసినా పత్తి నిల్వలే కనిపిస్తున్నాయి. దరపెరగక పోతుందా అని ఎదురు చూస్తున్నారు. పెద్దవూర మండలంలో ఈసారి పత్తిసాగు తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. మిర్చికి ధర ఉండడంతో చాలామంది రైతులు అప్పులు చేసి కొత్తగా బోర్లు వేస్తున్నారు.

పెద్దవూర మండలంలో 32వేల ఏకరల్లో పత్తి సాగు చేసినట్లు వ్యవసాయాధికారులు చెపుతున్నా ఇంకా అదనంగా మరో 10 వేల ఎకరాల్లో సాగుచేసినట్లు తెలుస్తుంది. ఏపుగా పెరిగినా గూడ పత్తి కాయలు లేకపోవడంతో గూడ రావాలని లక్షలాది రూపాయలు ఎరువులు క్రిమి సంహారక మందులు ఎంత పిచికారీ చేసినా ఫలితం లేక పోవడంతో అప్పులు ఎక్కువయ్యాయని, అప్పులు తీరే మార్గం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

జిల్లాలో గతేడాది ఈపాటికి సుమారు 3.55 లక్షల క్వింటాళ్ల పత్తి విక్రయాలు జరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు లక్షా 50వేల క్వింటాళ్లు కూడా విక్రయాలు జరుగలేదంటే పత్తి ఎంత దిగుబడి తక్కువ వచ్చిందో అర్థం అవుతోంది.

దక్కని గిట్టుబాటు ధర..

పత్తి కొనుగోలులో ఉన్న నిబంధనల ప్రకారం తేమశాతం ఉన్న పత్తికే మార్కెట్ నిర్ణయించిన ధర లభిస్తుంది. మధ్యలో క్వింటాకు రూ.9 వేలకు పైగా పలికిన ధర మళ్లీ తగ్గుతోంది. అంతర్జాతీయ విపణిలో బేళ్ల ధర పెరిగి పత్తి వ్యాపారం పుంజుకుంటే పత్తికి ధర పెరిగే వీలుంటుంది. ఇతర ప్రాంతాల్లో కొంత ధర ఎక్కువగా చెల్లిసున్నా ఇక్కడ మాత్రం నాణ్యత పేరుతో ధర తగ్గిస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. వ్యాపారులు సిండికేటుగా మారి ధరలు తగ్గిస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. గతవారం రోజులుగా పత్తి ధరలు క్రమంగా తగ్గుతుంది. పెద్దవూర మండలంలో పదిహేను రోజుల క్రితం పత్తిధర రూ.7,350 ఉండగా రోజుకు రూ.200నుంచి 300వరకు తగ్గుతూ వస్తోంది. గత నెల రోజుల క్రితం ధర రూ.8,050జిన్నింగ్ మిల్లుల్లో ఉండగా గ్రామాల్లోని వ్యాపారులు 6,000 లనుంచి 6,500లు చెల్లిస్తున్నారు. దీంతో రైతులు నట్టేట మునుగుతున్నారు.

ఇంట్లోనే నిల్వ ఉంచాను..

తగుళ్ళ ఈదయ్య(పెద్దగూడెం, రైతు)



ధర పెరుగుతుందన్న ఆశతో పత్తిని ఇంట్లోనే నిల్వ ఉంచాను. ఏడేకరాల భూమిలో 16క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మొదట్లో ధర ఆశాజనకంగా ఉన్నా క్రమంగా తగ్గుతోంది. ధర పెరుగుదల పైనే ఆశలు పెట్టుకున్నాం. ధరలు మరింత తగ్గితే తీవ్రంగా నష్టపోతాం.

నాసిరకం విత్తనాలతో మోసపోయాం

దండిగ సైదులు (తెప్పలమడుగు, రైతు)



ఈసారి నాసిరకం విత్తనాలు విత్తన వ్యాపారులు అంటకట్టారు. 8 ఎకరాలు పత్తి వేస్తే 25 క్వింటాళ్ల పత్తికూడా వెళ్ళలేదు. ఎకరాకు 25వేలు పెట్టుబడి పెట్టాను కనీస పెట్టుబడులు కూడా రాలేదు. ఒకేసారి ధరలు తగ్గడంతో పత్తిని అమ్మాలా వద్దా అని సందిగ్ధంలో ఉన్నాను.

నల్లగొండ నుండే పోరాటం ప్రారంభం

- ప్రభుత్వంపై కోర్టు మొటికాయలు వేసిన చలనం లేదు..
- కోట్ల రూపాయల దుర్వినియోగం
- ధరలకనుగుణంగా వేతనాలు ఇవ్వాల్సిందే
- వీఓఏల ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు

తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం వీఓఏల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సిద్ధమవుతామని, ఆ పోరాటం నల్లగొండ నుండే ప్రారంభమవుతుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జిల్లా నలుమూలల నుండి వీవోఏలు తరలివచ్చారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీరారెడ్డి హాజరై మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు చెప్పిందని, ప్రభుత్వాలపై మొట్టికాయలు వేసిందని గుర్తు చేశారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం వీవోఏలకు తగిన వేతనం ఇవ్వకుండా శ్రమదోపిడి చేస్తుందని ఆరోపించారు. కోట్ల రూపాయలను ఓ పక్క దానధర్మాలు చేస్తూ.. మరోపక్క దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం పెరిగిన ధరలతో వీవోఏల కుటుంబాలు గడవడంలేదని ఆవేదన చెందుతున్నారని చెప్పారు. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని కనీస వేతనం 26వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వీవోఏల జిల్లా కన్వీనర్ దొనకొండ రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయటంలో వీవోఏల పాత్ర కీలకమైనదన్నారు. గ్రామస్థాయిలో మహిళలను బలోపేతం చేసి ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం తీసుకువచ్చేలా వీవోఏలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఏండ్లు గడిచిన తమ బతుకులు మారటం లేదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడీ కార్డులు ఇవ్వాలని, అర్హత కలిగిన వారికి సీసీలుగా పదోన్నతి కల్పించాలని, కరోనా సమయంలో మరణించిన వీవోఏలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఎస్‌హెచ్‌జీ సంఘాలకు లైవ్ మీటింగులు, గ్రేడ్ విధానం రద్దు చేయాలని, అక్రమంగా తొలగించిన వీవోఏలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, ప్రమాద బీమా సకరం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కో కన్వీనర్ కేతావత్ శరత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కప్పల లక్ష్మి, నాయకులు ఆకనబోయిన వెంకన్నయాదవ్, షేక్ సైదా బేగం, ఎలుక కోడి రెడ్డి, చిలుముల దుర్గయ్య, జిల్లపల్లి మంగ, గద్దపాటి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కోతుల బెడదను నివారించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న కోతుల బెడదను నివారించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అమరవీరుల స్మారక భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మర్రి వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోతుల బెడదతో మండలంలోని అన్ని గ్రామాల రైతులు పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వరి పొలాలు, పండ్ల తోటలు, కూరగాయ తోటలు కోతుల తీవ్ర నష్టం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు కృష్ణా జలాలను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి రాచకొండ వెంకన్న పుట్ట సత్తయ్య, లగిశెట్టి శ్రీనివాస్, ఏర్కలి అంజయ్య, అక్కెనపల్లి సైదులు, ఆదిరాల దుర్గారావు, మర్రి బక్కయ్య, కోటిలింగం, జిల్లా ఉపేందర్ పాల్గొన్నారు.

గిరిజన మహాసభలను జయప్రద చేయండి

- కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం



నవతెలంగాణ-మిర్యాలగూడ

మార్చి ఒకటి, రెండు, మూడు తేదీలలో మిర్యాలగూడలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో మహాసభల కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. హౌసింగ్ బోర్డ్‌లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి రవీంద్ర భారతి వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు రవీంద్ర భారతి గ్రౌండ్‌లో బహిరంగసభ జరుగుతుందని, దీనికి మాజీ ఎంపీ, ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకారత్, మాజీ ఎంపీ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ, ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ మీడియం బాబురావు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ధర్మానాయక్, ఆర్.శ్రీరామ్‌నాయక్‌తో పాటు జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. మార్చి 2, 3 తేదీలలో ప్రతినిధుల మహాసభ ఏఆర్‌సీ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని, దీనికి రాష్ట్ర నలు మూలాల నుండి సుమారు 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. బహిరంగ సభకు గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆడావత్ చిన వెంకన్న, మాధవరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'గోదాం అగ్నిప్రమాదంపై దర్యాప్తు జరపాలి'



నవతెలంగాణ-కేతపల్లి

కేతేపల్లి మండలంలో ఇప్పలగూడెం గ్రామ శివారులో నిర్మించిన గోదాంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంపై, యాసంగి పంట సేకరణ కోసం నిల్వ ఉంచిన గన్ని బ్యాగ్స్ అగ్నిప్రమాదంలో కాలిపోయిన సంఘటనపై వెంటనే ప్రభుత్వం దర్యాప్తు జరపాలని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం కాలిపోయిన గోడౌన్‌లోని బస్తాలను, బేల్లను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. కేతేపల్లి మండలంలోని గుడివాడ ఇప్పలగూడెం శివార్లలో గల వ్యవసాయ మార్కెట్ గోదాముల్లో యాసంగి వడ్లు సేకరణ కోసం నిల్వ చేసిన దాదాపు 6 లక్షల గన్ని బ్యాగ్స్ అగ్నికి ఆహుతి అయ్యాయన్నారు. ఈ సంఘటన ప్రమాదమా.. లేక రాజకీయ కుట్రనా.. కరెంటు కనెక్షన్ కూడా లేని గోదాముల్లో షార్ట్ సర్క్యూట్ ప్రమాదం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఈ ప్రమాదానికి కారకులు ఎవరని వెంటనే దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగిన స్థానిక ఎమ్మెల్యే గాని, రైతు సమితి సభ్యులు కానీ, మార్కెట్ కమిటీ ఛైర్మెన్‌గాని, ఘటనాస్థలికి రాలేదంటే రైతులపై , పాలనపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా చిరుమర్తి లింగయ్య ఘటనాస్థలి పరిశీలించి దర్యాప్తు చేపించి యాసంగి వడ్లు రాక ముందే మళ్ళీ బస్తాలు తెప్పించే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి పీఏసీఎస్ ఛైర్మెన్ బోళ్ల వెంకట్ రెడ్డి , కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్‌యాదవ్, మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ గాజుల ప్రమీల, ప్రభాకర్, మాజీ సర్పంచ్ దోనాల సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ లతీఫ్, బయ్య ముత్తయ్య, బచ్చయ్య, నోముల రామకృష్ణ, దాసరి సైదులు, శ్రీను, రవి, సుధాకర్, గడ్డపాటి సతీష్, నాగరాజు, వంటిపాక నక్షత్, సాయి, మహేష్ పాల్గొన్నారు.



అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

- దళితబంధు ఆస్తుల పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని ఎంపీ బడుగు లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 75 మంది లబ్దిదారులకు 10 లక్షల చొప్పున 7 కోట్ల 50 లక్షల రూపాయల ఆస్తులను (ట్రాక్టర్, జేసీబీ, 4 వీలర్ ట్రాన్స్పోర్ట్) వాహనాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేపట్టని అనేక పథకాలు తీసుకొచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. నిరంతరం పేద ప్రజల అభివృద్ధి కోసం కేసీఆర్ శ్రమిస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని కోరారు. ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని విమర్శించారు. అలాంటి పార్టీలకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ కార్పొరేషన్ డెవలప్మెంట్ ఛైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ తిరునగర్ భార్గవ్, ఆర్డీఓ చెన్నయ్య, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, నందిని రవితేజ, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నైపుణ్యాలను పెంపొందించుకుంటే ప్రత్యేక గుర్తింపు

- ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తొలి దశలో నైపుణ్యాలను పెంపొందించుకుంటే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎంజీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ, ప్లేస్మెంట్ సెల్, టీఎస్‌కే, పీజీకే టెక్నాలజీస్ సీ2 హెయిర్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 10 కంపెనీలతో నిర్వహించిన జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తొలి దశలోనే నైపుణ్యాలను పెంపొందించుకొని క్యాంపస్‌లో జరుగుతున్న ప్లేస్మెంట్ డ్రైవ్స్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసుపాటి రమేష్, సీఈఓ పీజీకే టెక్నాలజీస్ సిటు హెయిర్ సుధీర్, మేనేజర్ సందీప్, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ వై. ప్రశాంతి పాల్గొన్నారు. 250 మంది విద్యార్థులు హాజరుకాగా 105 మందికి ఉద్యోగ అవకాశం లభించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

- పనులను అడ్డుకోవద్దు
- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-దేవరకొండ

రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో మండలంలోని గొట్టిముక్కల రిజర్వాయర్లు ముంపుకు గురైన రైతులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం కలెక్టర్ మాట్లాడారు. పరిహారం అందించేందుకు భూ సేకరణ చట్టంకు లోబడి పరిహారం అందిస్తామని రైతులకు సూచించారు. రిజర్వాయర్ పనులను అడ్డుకోవద్దని రైతులు సహకరించాలని కోరారు. ధరణిలో పొరపాటు భూములను సరిచేసి రైతులకు పరిహారం అందేలా చూస్తామన్నారు. చింతపల్లి మండలం సమీపంలో ఆర్ అండ్ ఆర్ క్రింద రైతులు ఇండ్ల స్థలాలు పొందిన వారు ఇంటి నిర్మాణ అనుమతులు ఇప్పిస్తామని చెప్పారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో పొందిన లబ్ధిదారులకు వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ఇస్తుందని ఆయన చెప్పారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి, వారికి పరిహారం అందేలా చూస్తామని ఆయన తెలిపారు. ప్రాజెక్టు పనులకు రైతులంతా సహకరించాలని కలెక్టర్ సూచించారు. వారంలో ప్రతి బుధవారం ముంపు రైతులతో సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, డీఎస్పీ నాగేశ్వరరావు, ఆర్డీఓ లీల, సీఐ శ్రీనివాసు, గొట్టుముక్కుల సర్పంచ్ కడారి అయ్యన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పోరాటాలలో కమ్యూనిస్టులదే అగ్రస్థానం


- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రజా ఉద్యమ పోరాటాలలో కమ్యూనిస్టులదే అగ్రస్థానమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో కొట్టం యాదయ్య అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల కోసం కొన్ని దశాబ్దాలుగా కమ్యూనిస్టులు ఎనలేని పోరాటాలు చేస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం కేవలం నాలుగు చట్టాలుగా కుదించి కార్మికులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 26, 27 తేదీలలో మండల కేంద్రాలలో నిసర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మార్చి 1, 2, 3 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తున్న రాష్ట్ర గిరిజన మహాసభలకు మండలం నుండి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మైల సత్తయ్య, ఉప్పునూతల వెంకటయ్య, పెరుమాండ్ల మంజుల, తదితరులు పాల్గొన్నారు.

మనుషుల ప్రాణాలు తీసే స్థితికి కుక్కల బెడద

- టోల్ ఫ్రీ, కంట్రోల్ రూమ్, యాప్ ఏర్పాటు
- కుక్కలను పెంచే వాళ్ళు లైసెన్స్ పొందాలి
- మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మనుషుల ప్రాణాలు తీసే స్థితికి కుక్కల బెడద పెరిగిందని వాటి నివారణ కోసం కావలసిన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నడుచుకుంటామని, ప్రజలు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి అన్నారు. కుక్కల నివారణ చర్యలపై గురువారం మున్సిపల్ సమావేశం మందిరంలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల నివారణ కోసం డంపింగ్ యార్డ్‌లో ఆపరేషన్ కేంద్రాన్ని కోటి రూపాయలతో ఏర్పాటు చేశామని, అన్ని చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూస్తామని పేర్కొన్నారు. ఎవరు కూడా ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కుక్కల నివారణకు పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏర్పాటు చేసిన 14420 టోల్ ఫ్రీ, 08682-200100 కంట్రోల్ రూమ్ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని, అంతేకాకుండా ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న ఏర్పాటు చేసిన యాప్‌లో సమస్యను అప్లోడ్ చేస్తే మున్సిపల్ సిబ్బంది తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. కొన్ని కాలనీలలో, హోటల్లు, రెస్టారెంట్‌లలో ఆదేవిధంగా చికెన్, మటన్ షాపుల వద్ద వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల కుక్కల బెడద ఎక్కువైందని వాటిని వెంటనే అరికట్టేలా మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని, అందుకు కాలనీవాసులు, సంబంధిత యజమానులు సహకరించాలని తెలిపారు. ఇండ్లలో కుక్కల్ని పెంచుకునేవారు విధిగా మున్సిపల్ శాఖ నుండి లైసెన్స్ పొందాలని సూచించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ ఫిర్యాదుల యాప్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి మాట్లాడుతూ ఎన్జీవోల సహకారంతో పట్టణంలోని ముఖ్యమైన కూడలలో, బస్టాండ్, పాఠశాలలో ఫ్లెక్సీలు కరపత్రాలతో అవగాహన కల్పిస్తామన్నారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని చెత్త సేకరణ కోసం నల్లగొండ పట్టణంలో 106 వాహనాలతో సుమారు 800 మంది సిబ్బంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ సుచరిత మాట్లాడుతూ కుక్క కాటుకు గురి అయితే మెదడువాపు, శ్వాస సంబంధిత వ్యాధులు, హైడ్రోఫోబియా మొదలైన వ్యాధులు వస్తాయని తెలిపారు. కుక్క కాటుకు గురి అయితే కుళాయి నీరుతో సబ్బుతో శుభ్రంగా కడగాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పర్యావరణ ప్రేమికులు సురేష్ గుప్తా, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ముసక్ అహ్మద్, మున్సిపల్ శాఖ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు వెంకన్న, నరసింహారెడ్డి, అశోక్, పశుసంవర్ధన శాఖ, వైద్యశాఖ, మెప్మా మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానిక వనరులు ప్రత్యేక నిధిపై అవగాహన తప్పనిసరి

తుంగతుర్తి: స్థానిక వనరులు మరియు ప్రత్యేక నిధిపై ప్రజా సంఘాలకు అవగాహన తప్పనిసరి అని కాసా జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాసా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ మేరకు చైతన్య మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు ప్రజా సంఘాల నాయకులకు ప్రత్యేక నిధి సామర్థ్యాన్ని ఏ విధంగా పెంపొందించుకోవాలి స్థానిక వనరులు ఏ విధంగా సమకూర్చుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల చైతన్య సమాఖ్య ప్రధాన కార్యదర్శి గొడ్డలి నరసన్న, మంగమ్మ, మధుసూదన్, సైదులు, ధనమ్మ, సుజాత, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఫణిగిరి సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బుధవారం రాత్రి భస్మ బుధవారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పనిగిరి గ్రామంలోని సీఎస్ఐ చర్చిలో స్థానిక సంఘ కాపరి రెవరెండ్ జీ.రత్నాకర్ ప్రసంగిస్తూ భస్మ బుధవారాన్ని ప్రత్యేక ప్రార్థనలతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ లాజరు, ప్రకాష్, అఖిల్, నరేష్, సంఘ సభ్యులు ముదిగొండ కలమ్మ యాటవసంత, భాష, మల్ల స్వరూప, గొడిశాల కల్పన, దామెర పరిమళ, సంగెం యాదమ్మ, ఏరు గీతా, కరుణ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- కార్మిక ,కర్షక జిల్లా సదస్సులో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న తలపెట్టిన చలో ఢిల్లీకి కార్మికులు, కర్షకులు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ,కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గురువారం స్థానిక విజయ కాలని లో నిర్వహించిన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలో ఉన్న సంపద మొత్తం అంబానీ, అదానీలకు కట్టబెడుతూ కార్మికులు, కర్షకులపై మోయలేని భారం మోపుతున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలను మార్చివేస్తూ నాలుగు కోడ్ లు విభజించి కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు .దేశానికి సంపదను సృష్టిస్తున్న కార్మిక వర్గానికి కనీస వేతనం రావడం లేదన్నారు .దేశానికి



తిండిబెట్టే రైతన్న తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అన్న మో రామచంద్ర అని ఏడుస్తున్న పండించిన పంటకు కనీసం మద్దతు ధర కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రోజురోజుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ బడ్జెట్ ను కుదిస్తూ కూలీల నోట్లో మట్టి కొడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ధరలు విపరీతంగా పెంచి పేద ,మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం మోపాడని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు . లాభాలలో నడిచే ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ,అదాని వంటి శతకోటీశ్వరులకు అప్పనంగా అక్రమంగా కట్టబెడుతున్నారని ఆరోపించారు .మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ,కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభకు కార్మికులు, కర్షకులు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ జిల్లా సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు ,సిఐటియు జిల్లా నాయకులు వట్టెపు సైదులు, వల్లపు దాసు సాయికుమార్, మామిడి సుందరయ్య, రణపంగా కృష్ణ ,బచ్చల కూర స్వరాజ్యం ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, పులుసు సత్యం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, కూలీ వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమం

- సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి



నేడు దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వంఅనుసరిస్తున్న కార్మిక, కర్షక, కూలీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 15 నుండి 31వ తేదీ వరకు వరంగల్ ఖమ్మం నల్గొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగే మోటర్ బైక్ ర్యాలీని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేయడంతో చట్టాలను వెనక్కి తీసుకుందని నేడు ప్రవేశపెట్టాలని చూస్తుందన్నారు. స్వామినాథన్ కమిషన్ ఏర్పాటుతో నేడు బడ్జెట్లో ఉపాధి హామీ పనులకు ఎటువంటి నిధులను కేటాయించలేదన్నారు. ఉపాధి హామీ పనులు రైతులకు కూలీలకు నష్టం వాటిల్లిందన్నారు. దేశంలో ఆధునిక పనులు దొనకపోవడం పనులు లభించక కేటాయించకపోవడం పూర్తిగా కూలీలకు పనుల దొరక్కుండా ఆర్థిక ఇబ్బందులకు లోన్ అవుతున్నారన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు నిధులను కేటాయించి రోజువారి పనులను కల్పించి రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మల్లు లక్ష్మి కార్యవర్గ సభ్యులు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు పార్టీ జిల్లా నాయకులు పులుసు సత్యం , మండల కార్యదర్శి వజ్ర శ్రీనివాస్, నిమ్మన గూటి అబ్బులు, మాజీ ఎంపిటిసి కొప్పోజ్ సరోజ యాదగిరి, జమ్మలగుంట్ల కృష్ణయ్య ,బొడ్డు సైదులు,కనుక నరసయ్య పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్న డీఈవో

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ఉన్న ప్రయివేటు పాఠశాల యాజమాన్యాల అక్రమాలను కప్పిపుచ్చుతూ యాజమాన్యాలకు డీఈవో కొమ్ముకాస్తున్నారని ఎస్ఎఫ్ఐ



రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ విమర్శించారు. గురువారం స్థానిక విఎస్ భవన్ లో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల అక్రమాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడిపిస్తున్నారని, వేలాది రూపాయల అక్రమంగా దండుకుంటున్నారని పేర్కొన్నారు. అనుమతులు లేని భవనాలు, ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకుంటున్న విద్యాశాఖ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. యాజమాన్యాలు ఇచ్చే డబ్బుల ముడుపులను తీసుకుంటూ వారి అక్రమాలకు అండగా నిలబడుతున్నారని ఆరోపించారు. పలు పాఠశాలల యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారికి సాక్ష్యాలతో సహా వినతి పత్రాలు అందజేసిన విచారించి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. డీఈవో కార్యాలయ అవినీతి అక్రమాలపై విద్యాశాఖ మంత్రికి ఉన్నత అధికారులకు తెలియజేస్తామన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే వందలాది మంది విద్యార్థులతో డీఈఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ కుమార్, అఖి, వినయ్, అరుణ్ గోపి తదితరులు పాల్గొన్నారు.

కెనడియన్ శాస్త్రవేత్తతో ముఖాముఖిలో విద్యార్థులు



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కోమరబండ కేఎల్ఆర్‌లోని తేజ విద్యాలయ పాఠశాలలో ప్రముఖ భారతీయ కెనడియన్ శాస్త్రవేత్త పుట్టగుంట వేణుగోపాలరావుతో తేజ విద్యాలయ పిల్లలు ముఖాముఖిలో గురువారం పాల్గొన్నారు. చదువులు పిల్లల గమ్యం అనే అంశం ఆధారంగా తేజ విద్యాలయ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతి విద్యార్థిది ఒక ధ్యేయం ఏర్పరచుకుని శ్రద్ధతో చదువు కొనసాగిస్తే లక్ష్యాన్ని త్వరగా చేరుకోవచ్చని వివరించారు. ప్రతి విద్యార్థి లోను అపరిమితమైన పరిజ్ఞానం దాగి ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పిల్లలు అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజ విద్యాలయ ఛైర్మన్ రమాసోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మంత్రిప్రగడ వేణుగోపాలరావు, అకడమిక్ ఇన్‌చార్జ్ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

కనుల పండువగా శాంతికల్యాణం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని శ్రీరంగాపురంలో గల అభయాంజనేయ స్వామి 20వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భక్త జన సమూహంలో కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఆంజనేయస్వామి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గత 20 ఏళ్లుగా వైభవంగా వార్షికోత్సవం నిర్వహిస్తున్న కమిటీ వారిని అభినందించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాంతి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, కందుల కోటేశ్వరరావు, వంకా నాగేశ్వరరావు, చిత్తలూరి ముత్తయ్య, కందుల వెంకట నరసయ్య, వనపర్తి భద్రయ్య, పోలిశెట్టి రాము,



గ్రామ పురోహితులు జొన్న బట్ల వెంకట నాగేంద్ర శాస్త్రి, దేవాలయ అర్చకులు శ్రీమాన్, ఉండ్రుగొండ శ్రీనివాసాచార్యులు, ప్రవీణ్ ఆచార్యులు, స్థానికులు భక్తులు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి

- జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

నేటి సమాజంలో యువత స్వశక్తి తో ఎదిగి జీవనోపాధి పొందాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక నల్లాల బావి ఏపూర్ బస్టాండ్ దగ్గర తిరుమల హాట్ చిప్స్ హెూమ్ ఫుడ్స్ షాప్ ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన తిను బండరాలను ప్రజలకు అందిస్తూ వారి విశ్వాసం పొందాలని కోరారు.అనంతరం ఆయన షాపు యజమానులు గోవింద్ కుమార్ దంపతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా యూత్ అధ్యక్షులు కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ బొల్లె



జానయ్య,బి.ఆర్.యస్ జిల్లా నాయకులు, 37వ వార్డు ఇంచార్జ్ అనంతుల దుర్గాప్రసాద్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ గోపగాని మల్లయ్య గౌడ్, పాత సూర్యాపేట ఎంపీటీసీ ధరావత్ రవి, ఆత్మకూరు విద్యార్థి విభాగం అధ్యక్షులు వల్లోజు ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ కోతలు, ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు విరమించుకోవాలని అఖిల పక్షాల రాస్తారోకో



నవతెలంగాణ- ఆత్మకూరుఎస్

24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తామంటూ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా కోతలు విధించి ,వ్యవసాయ ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించి పంటలను పాడు చేస్తుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకట్‌రెడ్డి ఆరోపించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం నెమ్మికల్లు ప్రధాన రహదారిపైఅఖిల పక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వేళాపాలలేని విద్యుత్ కోత కారణంగా వ్యవసాయ క్షేత్రాల వద్ద రైతులు ఉండలేక విద్యుత్ మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్లు బిగించుకొని కొద్ది పాటి పంటల సాగు చేసుకుంటుండగా స్టాటర్లు తొలగించే ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఎస్ఆర్ఎస్పీ కాల్వల ద్వారా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడడం విద్యుత్ కోతల కారణంగా పంట పొలాలు ఇప్పటికే ఎండిపోతున్నాయన్నారు. 24గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం), బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు నాయకులు అవిరే అప్పయ్య,వేల్పుల వెంకన్న,శ్రీనివాస్ రెడ్డి,దామోదర్ రెడ్డి, బీజేపీ నాయకులు దండా వెంకట్ రెడ్డి బెల్లం కొండ పర్వతాలు, సుందరయ్య, కాంగ్రెస్ నాయకులు దండ అరవింద్ రెడ్డి,బీరెల్లి వెంకట్ రెడ్డి,పేరం లక్ష్మి నర్సు రైతులు సంజీవ రెడ్డి,గుండాల విష్ణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్ కూడా ఇవ్వడం లేదు'



- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి

నవతెలంగాణ- ఆత్మకూరుఎస్

వ్యవసాయానికి ప్రభుత్వం 9గంటల విద్యుత్‌ను కూడా ఇవ్వడంలేదని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.మహాపాదయాత్రలో భాగంగా గురువారం 15 రోజు మండల పరిధిలోని బొప్పారం ఏపూరు, ఏపూర్ తండ బోడ తండా, అచ్యతండా లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ వ్యవసాయం కు ఇస్తామన్న ప్రభుత్వం కనీసం 9గంటలు కూడా ఇవ్వలేక పోతుందని విమర్శించారు. జగదీశ్ రెడ్డి మంత్రిగా అధికారంలోకి వచ్చాక రాజకీయంగా ప్రజాబలం ఉన్న నాయకులను తొక్కుకుంటూ వచ్చాడని విమర్శించారు. గ్రామాల్లో ప్రశ్నించే గొంతుక లేకుండా అనచివేసి ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడన్నారు. . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2500 రూపాయలు వారికి మద్దతు ధర, ఏడాది కి కుటుంబానికి 15 వేల రూపాయలు, 5లక్షలు ఇంటి నిర్మాణం కోసం ఇస్తామని 500 కే గ్యాస్ ఇస్తామన్నారు. బోడ తండాలో గిరిజన మహిళలతో బంజారా నృత్యం చేసి గిరిజనులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సిఎచ్ గోపాల్ రెడ్డి,నామ ప్రవీణ్, వెలుగు వెంకన్న,స్వామి నాయుడు,దేవేందర్ పానుగంటి మల్లారెడ్డి, అరవింద్ రెడ్డి, భోజ్యా నాయక్ ,రాములు నాయక్, వెంకన్న నాయక్, హేమ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

'పది'లో మెరుగైన ఫలితాలు రాబట్టేలా కృషి చేయాలి

- రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ సంస్థ పరిశీలకులు ఆర్.మంగారెడ్డి

నవతెలంగాణ- కోదాడరూరల్

వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి పదవ తరగతి ఫలితాల్లో అధిక శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర విద్యా పరిశోధన , శిక్షణ సంస్థ పరిశీలకులు ఆర్.మంగా రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక కట్ట సాయి భవాని గర్ల్స్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పదవ తరగతిలో గతంలో 11 పేపర్లు ఉండేవని



వాటికి బదులుగా ఆరు పేపర్లు, అయిన సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులకు వాటి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులందరూ ప్రణాళిక బద్ధంగా సిద్ధం కావాలని సమయాన్ని వృధా చేయవద్దు అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక తరగతులను పరీక్షల సమయంలో కూడా కొనసాగించాలన్నారు. పాఠశాలలో జరిగే సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఆర్ టి సైదిరెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ రామారావు, గెజిటెడ్ హెడ్ మాస్టర్ యన్ జి శివకుమారి, డి ఆర్ పి చారు గండ్ల రాజశేఖర్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

65 వసంతాలు పూర్తి చేసుకున్న కల్లు గీత కార్మిక సంఘం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

65 వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక సంఘం కల్లు గీత కార్మిక సంఘమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను గురువారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. సంఘాన్ని 1957 సంవత్సరంలో ధర్మబిక్షం ఏర్పాటు నేటికీ 65 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలో సంఘం అంటే ఏకైక సంఘం తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం అన్నారు. సూర్యాపేట జిల్లాలో 500 దిమ్మలు ఏర్పాటు చేస్తామని, అన్ని గ్రామాలలో గీత కార్మికుల పోరాటాల గుర్తుగా దిమ్మెలు సంఘాలను బలంగా నడిపించడానికి ఏర్పాటు చేయాలని తెలిపారు. సంఘంలోకి యువత మహిళలు ఎక్కువ అధిక సంఖ్యలో




పాల్గొనాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెలుగూరు గోవిందు, జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు, సీనియర్ నాయకులు భిక్షం, జిల్లా నాయకులు నాగేష్, జనార్ధన్, అన్నపూర్ణ, కృష్ణ, మల్లయ్య, రమేష్, సైదులు, కాశయ్య, వెంకన్న, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని గ్రామాలలో మౌలిక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని పాలకవీడు జెడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతిలాల్‌నాయక్ స్పష్టం చేశారు. గురువారం మండలంలోని చెరువు తండా గ్రామంలో రూ.13 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఎంపీపీ భూక్య గోపాల్‌తో కలసి జెడ్పీటీసీ ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలలో మౌలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తగినన్ని నిధులు మంజూరీ చేయకపోయినప్పటికీ, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైన్ , లింక్ రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. నిధులు మంజూరు చేసిన ఎంపీ ఉత్తమ్ కు, జిల్లా పరిషత్ చైర్మన్ దీపికా యుగంధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి కృష్ణ, ఎంపీటీసీ విజయ వెంకటి, ఉపసర్పంచ్ నాగేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనునాయక్, నాయకులు కూన్య, మంగ్త, సైదా, వార్డుసభ్యులు సోమ్లా, ప్రమీల, సైదా హరిశ్చంద్ర, లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 25వ న ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధ్రువంతు సొల్యూషన్స్‌లో మార్కెటింగ్ చేసేందుకు ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ ఉత్తీర్ణులైన వారు 18 ఏండ్ల నుంచి 20 ఏండ్ల లోపు వారు అర్హులని పేర్కొన్నారు. వరంగల్ హైదరాబాద్ బ్రాంచుల్లో 90 ఖాళీలు ఉన్నట్లుతెలిపారు. శివ శివాని ఐటీఐ తుర్కపల్లిలో ఏటీవో ఫర్ ఫిట్టర్, ఏటీఓ ఫర్ ఎలక్ట్రిషన్, ఆఫీస్ అసిస్టెంట్ మొత్తం ఐదు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. డిప్లమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్, ఐటీఐ ఫిట్టర్, ఇంటర్ ఎన్ని డిగ్రీ విత్ కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్నవారు తమ విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో ఈనెల 25న జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

డీసీపీకి సన్మానం



నవతెలంగాణ -భువనగిరిరూరల్

డీసీపీ రాజేష్ చంద్రను గురువారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోడీ రాందేవ్ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో శ్రీకాంత్, వనగంటి వెంకటేష్, బాలాజీ నాయక్, సంతోష్ నాయక్, దత్తు,సాయి యాదవ్, వినోద్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

ఇటుక బట్టీ కార్మికుల పిల్లలను ఆదుకోవాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

ఇటుక బట్టీలలో పనిచేస్తున్న బట్టి కార్మికుల పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలో ఉన్న ఇటుక బట్టీలను సందర్శించారు. భట్టిల్లో కార్మికుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది చిన్నపిల్లలు బట్టీల్లో ఉన్నారన్నారు. తాత్కాలిక చదువుల కోసం చిన్నచిన్న గదులలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా విద్యార్థులకు చదువులు నేర్పిస్తున్నారన్నారు. వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకొని చేస్తున్న కార్మికుల పిల్లలకు బట్టీల వద్దనే అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి పౌష్టిహాహారం అందించాలని కోరారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలను కూడా బట్టీల వద్ద ప్రారంభించి పిల్లలకు చదువు నేర్పించాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలను ఇచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోటా రామచంద్రారెడ్డి ,మంచాల మధు ,తదితరులు పాల్గొన్నారు .

దివీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం, లింగారెడ్డిగూడెం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గురువారం నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్ల, షు, సాక్స్, హార్లిక్స్ ప్యాకెట్లను పంపిణీచేశారు. అంతకుముందు విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన రెడ్డి, ఉమ, గ్రామ నాయకులు బత్తుల స్వామిగౌడ్, డాక్టర్ శశిధర్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



తాళ్లసింగారంలో ఉచిత పశువైద్యశిబిరం: మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో దివీస్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వాటికి మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఈడి అయిరేశ్, డాక్టర్ పృథ్వీరాజ్, సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు, వంశీకృష్ణ, రైతులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా



నవతెలంగాణ -వలిగొండ

కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు, మతోన్మాద విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ గణేశ్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ కేంద్ర బీజేపీప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, మతోన్మాద రాజకీయాలకు మానుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ద్వారా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్రలకు బీజేపీ పాల్పడుతుందన్నారు. గవర్నర్ల వ్యవస్థను ఉపయోగించుకొని రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. బడ్జెట్లో జిల్లాకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. బీబీనగర్ లో ఏర్పాటుచేసిన ఎయిమ్స్ పూర్తి చేయడం కోసం నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిందన్నారు.జిల్లా ప్రజలను అనేక అనారోగ్యాలు గురిచేస్తున్న మూసి కాలుష్యం నుండి కాపాడేందుకు ప్రక్షాళనకు నిధులు కేటాయించకుండా ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సానికట మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,కల్యారి రామచందర్,మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి,పార్టీ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,తుర్కపల్లి ఉప సర్పంచ్ వెల్మకన్నె బాలరాజు,నాయకులు దొడ్డి బిక్షపతి,దండెం నర్సిరెడ్డి,ప్రజా సంఘాల మండల నాయకులు వేముల నాగరాజు రుద్రపల్లి రామలింగం చేగురి నగేష్,గాజుల వెంకటేశం,వేముల జ్యోతిబసు,కొమ్మిడి రఘునాథ్ రెడ్డి,వేముల విష్ణు,ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు .

రామన్నపేట : దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచి పెడుతున్న బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో గురువారం సుభాష్ సెంటర్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పేరుతో ప్రజలమధ్య వైషమ్యాలు సృష్టించి దేశాన్ని అదోగతిపాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. త్రిపుర రాష్ట్రంలో అధికార దాహంతో సీపీఐ(ఎం) కార్యాలయాలపై, నాయకులపై దాడులు చేశారన్నారు. కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి, ఉపాదిహామికి నిధులు తగ్గించి వాటిని నిర్వీర్యం



చేయడానికి కుట్ర పండుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల నాయకులు బల్గూరి అంజయ్య వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, బావండ్లపల్లి బాలరాజు, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి సత్యం, అప్పం సురేందర్, దేవరపల్లి భిక్షంరెడ్డి, ఎర్ర కాటమయ్య, శానగొండ వెంకటేశ్వర్లు, మేడి భాషయ్య, పాల్వంచ ప్రతాప్, గాదె పరమేష్, జంగిలి కుమార్, సంగిశెట్టి శివాజీ, పుట్టల ఉదయ్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వ మతోన్మాద రాజకీయ ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ మాట్లాడారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ కిష్టయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్. పార్టీ మండల కార్యవర్గ సభ్యులు సుధ గాని సత్య రాజయ్య, నల్ల మాస తులసయ్య ,మాజీ మండల కార్యదర్శి మొరిగాడి రమేష్ ,నాయకులు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, ఘనగాని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

బొమ్మలరామరం: ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రకటించాలని,కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన



బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ పెంచుతూ పేదలపై నా భారాలు మోపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం, రంగాపురం లక్ష్మయ్య ,యాదయ్య, ముక్కెరపున్నమ్మ రాములు నరసమ్మ కేసారం యాదయ్య ,నాగరాజు ,మహేష్ ,మోక్షపతి ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వరిచేలలో జింకు సూక్ష్మ పోషకాల లోపం



నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రం, పరిధిలోని గ్రామాలలో రైతులు విత్తిన వరిచేలలో జింక్ లోపం,అగ్గి తెగులు, మైక్రో న్యూట్రియన్ సూక్ష్మ పోషకాల లోపం, ఎక్కువగా కనబడుతుందని మండల వ్యవసాయ అధికారిని పద్మజ తెలిపారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ మిశ్రమ వాతావరణం ఉండడంతోపాటు ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా వరి చేలలో సూక్ష్మ పోషక లోపం ఏర్పడిందన్నారు. దీనితోడు చలి తీవ్రత ఎక్కువైందని తెలిపారు.దీని నివారణకు రైతులు జింకు లోపానికి, జింక్ సల్ఫేట్, సూక్ష్మ పోషకాల మల్టికే , పౌడర్ లిక్విడ్ రూపాయలలో లభిస్తుందన్నారు. ఒక లీటర్ నీటికి ఐదు గ్రాములు చొప్పున వాడాలన్నారు 14035 సైతం వాడవచ్చు అన్నారు. అక్కడక్కడ వరి చేలలో అగ్గి తెగులు సైతం సోకిందని, త్రి సాక్సజోల్ వాడాలని, ఒక లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున, చూడ మోనార్క్స్ జీవన ఎరువులు 10 గ్రాములకు ఒక లీటర్ నీళ్లతో, లిక్విడ్ సైతం అదే మోతాదులో రైతులు వాడాలని తెలియజేశారు. పంట దిగుబడికి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తనతోపాటు, ఏఈవోలు రైతులకు అందుబాటులో ఉంటారన్నారు. సలహాలు సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

మండలంలోని అనంతరం లైన్‌మెన్ పై చర్య చర్య తీసుకోవాలని కోరుతూ కాల్యా వెంకటేష్ భువనగిరి ట్రాన్స్ కో ఏఈకి గురువారం ఫిర్యాదు చేశారు. పది రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించి స్టీల్ తెగిపోగా లైన్‌మెన్‌కు సమాచారం అందించిన స్పందించడం లేదని పేర్కొన్నారు. వ్యవసాయ క్షేత్రం వద్ద బర్రెని మేపుతుండగా విద్యుద్ఘాతంతో మృత్యువాత పడిందని తెలిపారు.గేదె మృత్యువాత పడటానికి కారణమైనలైన్‌మెన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తీర్ణ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ- భువనగిరి రూరల్



మార్చి 15 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలలో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. గురువారం కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్స్ తో ఆయన సమావేశమై రాబోయే ఇంటర్ పరీక్షల సందర్భంగా తీసుకోవాల్సి చర్యలపై సమీక్షిస్తూ, గత 2022 విద్యా సంవత్సరం పోల్చుకుంటే ఈ సంవత్సరం హాజరు శాతం చాలా పెరిగిందని అన్నారు. పరీక్షలకు కొద్దికాలం ఉన్నందున కాలేజీలలో స్టడీ అవర్స్ పెంచాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత పొందేలా బోధన జరపాలని ఆదేశించారు. ప్రభుత్వ కాలేజీలలో కూడా బుధవారం బోధన కార్యక్రమాలు అమలు చేయాలని, విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యం, కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెరిగేలా బోధనా కార్యక్రమాలు నిర్వహించాలని, వృత్తివిద్యా కోర్సులలో విద్యార్థుల గణనీయమైన నైపుణ్యాన్ని వెలికి తీసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

గొర్రెల కాపరులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-గుండాల

వీధి కుక్కల దాడిలో గొర్రెలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయిన గొర్రె కాపర్లు బండారు స్వామి, బొంగు నరసింహ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామం గొర్రె కాపర్లు బండారు స్వామి,బొంగు నరసింహ మందలో వీధి కుక్కలు దాడి చేసి ఐదు గొర్రెలు 8 పిల్లలను కొరికి చంపేశాయి.మరోఎనిమిది గొర్రెలను గాయపరిచాయి.సంఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించి గొర్రెల కాపర్ల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకందారులు పోరాడి సాధించుకున్న ఉచిత జీవాల బీమా పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో ఉన్న హెూటల్లు,చికెన్ సెంటర్లు,ఫంక్షన్ హాల్ నిర్వాహకులు,ఇతర వ్యాపారులు మిగిలిపోయిన వ్యర్థాలను రోడ్ల పక్కన,వాగులు,చెరువులు,కుంటల్లో పారవేయడం వల్ల వీధి కుక్కలకు ఆహారంగా మారి గణనీయంగా పెరిగిపోతున్నాయని తెలిపారు. స్థానిక సంస్థల పాలకవర్గాలు వీధి కుక్కల నియంత్రణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విషయం తెలియగానే సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన జీవాలకు వైద్య సేవలు అందించిన డాక్టర్ యాకుబ్,గోపాలమిత్ర బృందానికి జీఎంపీఎస్ జిల్లా కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక సొసైటీ అధ్యక్షులు బొంగు రాములు,ఎట్టబోయిన స్వామి,బొంగు పుల్లయ్య,నర్సింహ్మ,బండారు స్వామి,బట్టు మధు,బండారు ఉమేష్,బొంగు రమేష్,యాదగిరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ధర్నా

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా చేస్తున్న రోడ్డు పనులు త్వరతగతిన పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ 17 రోజులుగా పనులు నత్తనడకన జరుగుతున్నా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మెన్ ఎవరు కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు సల్లావుద్దీన్ . కైరం కొండ వెంకటేష్, నాయకులు కోళ్ల కృష్ణ, సాల్వేరు ఉపేందర్, బాలకృష్ణ, కుసుమ రవి, పూమార్ శ్రీనివాస్. లాలి. అశోక్, రత్న రాజశేఖర్, గాజుల కుమార్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు పంపిణీ

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన నమిండ్ల సునీల్ కుమార్‌కు సీఎం సహాయనిధి కింద మంజూరైన ఎల్‌ఓసీ చెక్కు రూ.లక్షా50వేలను గురువారం ఆలేరు శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తన నివాసంలో కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ బి ఆర్ఎస్ నాయకులు భూపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : యాదగిరిగుట్ట మండలం కాచారంగ్రామానికి చెందిన ఎండి. ఖాజమియాకు వైద్య ఖర్చుల నిమిత్తంరూ.లక్ష ఎల్‌ఓసీ చెక్కును టెస్కాబ్ వైస్ చైర్మెన్, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి యాదగిరిగుట్టలో గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది రవీందర్ గౌడ్, కాచారం మాజీ గ్రామశాఖ అధ్యక్షులు అన్ రెడ్డి బుచ్చిరెడ్డి, కొండం నరసింహ రెడ్డి, వార్డు సభ్యులు మంజుల మైపాల్ రెడ్డి, పాల సంఘం మాజీ చైర్మెన్ సంచు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని అధిగమించినప్పుడే విజయం


హుజూర్‌నగర్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగామించినప్పుడే చదువుల్లో రాణిస్తారని, వారికి విజయం లభిస్తుందని మండల వైద్యాధికారి పుష్పలత అన్నారు. గురువారం పట్టణంలోని వివిధ పాఠశాలల్లో మానసిక ఒత్తిడిని అధిగామించడానికి విద్యార్థులు అనుసరించాల్సిన విధానాన్ని గురించి ఆమె వివరించారు. విద్యార్థులు ఉదయాన్నే నిద్ర లేవడం సమయానికి భోజనం చేయడం, ఒత్తిడి అధిగా మించడానికి ధ్యానం యోగ వంటివి చేసి ఒత్తిడిని అధిగమించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్సీ క్యాంపు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాధా, దుర్గ, పిల్లుట్ల సరిత, ఆశా కార్యకర్తలు, ఇందిరాల రామకృష్ణ, ఆర్.మాధవి, వీరమ్మ, నాగమణి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని పనిగిరి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సమయంలో మానసిక ఒత్తిడిని ఎలా అధిగమించాలని అనే అంశంపై విద్యార్థులకు మండల వైద్యాధికారి నగేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సులభతర పద్ధతిలో అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం పూలమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణా మందులను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

పశు యజమానులు నట్టల నివారణ మందులను వినియోగించుకోవాలని పశువైద్యాధికారి సిహెచ్.నాగేంద్ర అన్నారు. మండల పరిధిలోని వెంకట్రాంపురంలో గురువారం నట్టల నివారణకు మందు గొర్రెలకు, మేకలను తాపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 862 గొర్రెలకు, 274 మేకలను మందు పంపిణీ చేసినట్టు, దీని ద్వారా 10 మంది రైతులు లబ్ది పొందినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నజీర్, సిబ్బంది శేఖర్, అజహర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : నట్టల నివారణ మందులను గొర్రెల, మేకల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని మండల వెటర్నరీ డాక్టర్ బత్తుల రవి సూచించారు. గురువారం నాగారం మండల పరిధిలోని డీకొత్తపల్లి గ్రామంలో 2,051 గొర్రె, మేకలకు నట్టల నివారణ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గొర్రె నట్టల నివారణ మందులను వినియోగించకపోతే గొర్రె, మేకలలో నట్టలు ఏర్పడి బరువు తగ్గి ప్రత్యుత్పత్తి సమస్యలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఎస్‌ఏ మురళి, డాక్టర్ నాగరాజు, కాంపౌండర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని కుంచమర్తి గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచితనటల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నటల నివారణ మందుల పంపిణీ గొర్రెల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్ సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర లింగరాజు. పద్మ యాదగిరి గొర్రెల పెంపకం దారుల చైర్మెన్ మన్నే వెంకన్న ,గౌరవ వార్డు సభ్యులు పానుగంటి సుహాసిని, జానీ తవిటి భాగ్యమ్మ ,పరమేష్ మన్నె బుచ్చి రాములు ,గొంధ్ర మల్లయ్య , తదితరులు పాల్గొన్నారు

ఉద్యోగులకు భద్రమైన భవిష్యత్తును కల్పించాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉద్యోగులకు భద్రమైన భవిష్యత్తును ప్రభుత్వమే కల్పించాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగుల సీపీఎస్ విధానం పట్ల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ రాష్ట్రాలకు ఎన్‌పీఎస్ నిధులు వెనక్కిఇవ్వం అనే వ్యాఖ్యలు సరికాదని తెలిపారు. అస్పష్టమైన సమాధానాలు ఇచ్చే బదులుగా కేంద్రం ఓపీఎస్‌కి వ్యతిరేకంగా ఉన్నట్లు స్పష్టం చేయాలి. 35 ఏళ్ల సర్వీసు తర్వాత కూడా ఉద్యోగులు భద్రమైన భవిష్యత్తు లేకుండా కార్పొరేట్ షేర్ మార్కెట్ల పైన ఆధార ఆధారపడటం బాధాకరమని పేర్కొన్నారు. ఉద్యోగుల పెన్షన్‌కు భరోసా, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని తెలిపారు. చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ మాదిరిగానే తెలంగాణలో కూడా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ తిరిగి ప్రవేశపెడతామని తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పదవ వార్డ్ కౌన్సిలర్ గుండా పనికుమారి రామిరెడ్డి అన్నారు. గురువారం 10వ వార్డులో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్నాథరెడ్డితో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బెల్లంకొండ అమర్, మహిళా అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మ, వార్డు కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంబయ్య, ములకలపల్లి రామ్, గోవి, చిలకబత్తిని సౌజన్య, గాయత్రి, భాస్కర్, మాజీ కౌన్సిలర్ మీసాల కిరణ్, ఇందిరాల రామకృష్ణ, సోమగాన ప్రదీప్, వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దాడికి నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మోత్కూరు

వరంగల్ లో యువజన కాంగ్రెస్ నాయకుని పై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయడానికి నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి యాత్రలో భాగంగా వరంగల్ వెస్టు ఎమ్మెల్యే అక్రమాలపై చార్జిషీట్ విడుదల చేస్తే జీర్ణించుకోలేక యువజన నాయకుని పై దాడి చేయడం హేయమైన చర్య అని ఖండించారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే దాడులు చేస్తూ భయపెట్టాలని చూస్తే ప్రజాస్వామ్యంలో ప్రజలు చూస్తూ ఊరుకోరని, సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెబుతారన్నారు. దాడికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కారుపోతుల శ్రీనివాస్, డాక్టర్ అంజయ్య, నిమ్మలశ్రీను, ఎండి.సమీర్, అన్నెపు నర్సింహ్మ, బందెల రవి, కోల శ్రీనివాస్, పురుగుల యాదగిరి, గొలుసుల సోమయ్య, పల్లె భిక్షం, మల్లయ్య, స్వామి, కూరెల్ల యాదగిరి, కారుపోతుల యాకయ్య, ఎడ్ల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

కోతులు..కుక్కలతో బెంబేలు

- జనాలు, గొర్రెల మందలపై కుక్కల దాడులు
- మాంస వ్యర్థాలు తిని వెంటపడి కరుస్తున్న వీధి కుక్కలు
- ఇళ్లలోకి దూరి దొరికిన వస్తువునల్లా
- ఎత్తుకెళుతున్న కోతులు
- అధికారులు నివారణ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు





నవతెలంగాణ -మోత్కూరు

కుక్కలు, కోతులతో జనం నానా తిప్పలు పడుతున్నారు. మోత్కూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల్లో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. పొద్దంతా ఇళ్లపై దండయాత్ర చేస్తున్న కోతుల గుంపును వెళ్లగొట్టేందుకు తిప్పలు పడుతుండగా, రాత్రయితే ఎటు నుంచి ఏ పిచ్చి కుక్క వచ్చి కరుస్తుందోనన్న భయం ప్రజలను వెంటాడుతోంది. సరైన ఆహారం లభించక కొన్ని కుక్కలు, మాంస వ్యర్థాలకు అలవాటు పడిన మరికొన్ని కుక్కలు జనాలను వెంటపడి కరుస్తున్నాయి. బైకులపై వెళుతున్న వారిని వెంబడించి కరుస్తుండటం, వాటి భారీ నుంచి తప్పించుకునే క్రమంలో వాహనదారులు కిందపడి తీవ్రంగా గాయపడుతున్నారు. గ్రామాల్లో గొర్రెలు, మేకల మందలపై దాడులు చేసి వాటినిపీక్కుతింటున్నాయి. మున్సిపాలిటీతో పాటు గ్రామాల్లో ఇటీవల సుమారు 40 మందికి పైగా కుక్కలు, కోతుల దాడిలో గాయపడ్డారు.

వెంటపడి కరుస్తున్న కుక్కలు...

మున్సిపాలిటీతో పాటు గ్రామాల్లో ఇటీవలికాలంలో కుక్కల బెడద బాగా పెరిగింది. ఒక్కో బజారు, ఏరియాలో పదుల సంఖ్యలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వాటి నివారణకు, నియంత్రణకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వాటి సంఖ్య రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నది.మున్సిపాలిటీలో చికెన్, మటన్ దుకాణాదారులు మాంస వ్యర్థాలను ఇష్టానుసారంగా రోడ్ల వెంట, చెరువు కట్ట, బిక్కేరు వాగులో పడేస్తుండటంతో కుక్కలు వాటిని తింటూ మాంసానికి అలవాటు పడుతున్నాయి. దాంతో మాంసానికి అలవాటు పడిన వీధి కుక్కలు ప్రజల వెంట పడుతూ కరుస్తున్నాయి. ఐదారు నెలల్రితం ఓ పిచ్చి కుక్క పట్టణంలో స్వైర విహారం చేసి ఒకేరోజు ఆరేడు మందిని కరిచింది. పాలవాళ్లు, పేపర్ వాళ్లు కుక్కల భయంతో తెల్లవారు జామునపాలు పోయడానికి, పేపర్ వేయడానికి భయపడుతున్నారు. బిక్కేరు వాగు వెంట రైతుల బావుల వద్ద కట్టేసిన పాడి గేదెలపై కుక్కల గుంపు దాడి చేయడంతో పశువులు తీవ్రంగా గాయపడ్డాయి. మండలంలోని పాలడుగు, పొడిచేడు తదితర గ్రామాల్లో గొర్రెల మందలపై పిచ్చికుక్కలు దాడులు చేసి వందల గొర్రెలను కొరికి చంపడంతో రూ.లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. గడిచిన కొన్ని నెలలుగా మోత్కూరు పీహెచ్ సీలో కుక్కలు, కోతుల దాడిలో గాయపడిన సుమారు 40 మందికి పైగా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేసుకున్నట్టు పీహెచ్ సీ సిబ్బంది తెలిపారు. కుక్కల భారీ నుంచి కాపాడాలని ప్రజలు, పార్టీల నాయకులు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా, ఫిర్యాదులు చేసినా వాటి నివారణకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పొద్దంతా కోతులతో సర్కస్...

కోతులతో ప్రజలు పడుతున్న బాధలు అన్నీఇన్నీ కావు. వందల సంఖ్యలో కోతులు గుంపులుగా తిరుగుతూ గ్రామాలపై దండయాత్ర చేస్తున్నాయి. ఆహారం కోసం ఇళ్లలోకి దూరి నానా బీభత్సం సృష్టిస్తున్నాయి. పొరపాటున మరిచిపోయి ఇంటి తలుపు పెట్టకుండా వీధిలోకి వెళితే చాలు ఇంట్లోకి దూరి అన్నం, కూరలు, బియ్యం, పప్పులు, పండ్లు ఇలా ఏది దొరికితే దాన్ని డబ్బాలు, సంచులు, గిన్నెలతో సహ ఎత్తుకెళుతున్నాయి. వాటిని వెళ్లగొట్టడానికి ప్రయత్నిస్తే మీదపడి కరుస్తున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ పెంకుటిళ్లు, రేకుల ఇళ్లపై ఎగిరి దూకుతుండటంతో ఇళ్ల పైకప్పులు ధ్వంసమవుతున్నాయి. ఓ పక్క నుంచి వెళ్లగొడితే మరో వైపు నుంచి గుంపులుగా వస్తున్నాయి. దుకాణాదారులు వాటి బాధ భరించలేక ఇనుప జాలీలు పెట్టుకుంటున్నారు. పండ్ల చెట్లు, కూరగాయల చెట్లు ఉంటే ఇక ఆ ఇల్లు కిష్కిందకాండే. గ్రామాల్లో కోతుల బాధ భరించలేక పెంకుటిళ్లు ఉన్నవారు పెంకులు పగులుతుండటంతో పైకప్పును సీసీచేస్తున్నారు. పిచ్చి కుక్కలు, కోతుల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కుక్కలు, కోతుల భారీ నుంచి కాపాడాలి

బండారు ప్రశాంత్ రెడ్డి, మోత్కూరు

పిచ్చికుక్కలు, కోతుల భారీ నుంచి ప్రజలను కాపాడాలి. మున్సిపాలిటీలో కుక్కల బెడద బాగా పెరిగింది. కుక్కలు వెంటపడి కరుస్తుండటంతో తల్లిదండ్రులు పిల్లలను ఒంటరిగా పాఠశాలలకు, ట్యూషన్ పంపడానికి భయపడుతున్నారు. చికెన్, మటన్ దుకాణాల వారు పడేసే వ్యర్థాలను తిని కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. బావుల వద్ద పశువులను, గొర్రెల మందలపై దాడిచేసి చంపుతున్నాయి. కుక్కల భారీ నుంచి ప్రజలను కాపాడేందుకు హైకోర్టు సైతం గతంలోనే పట్టణాలు, మున్సిపాలిటీల్లో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. కుక్కలు, కోతుల బాధ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలి

యానిమల్ బర్త్ కంట్రోల్ చేయాలి

వల్లాల సంతోష్ కుమార్, వెటర్నరీ డాక్టర్, మోత్కూరు



కుక్కలు, కోతులను చంపడం చట్టరీత్యా నేరం కనుక వాటి సంతతి పెరగకుండా యానిమల్ బర్త్ సెంటర్ల ద్వారా బర్త్ కంట్రోల్ చేయొచ్చు. యానిమల్ బర్త్ కంట్రోల్ ద్వారా ఆడ, మగ కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి యాంటీరేబీస్ టీకాలు వేయడంతో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడవచ్చు. ఫిబ్రవరి నుంచి జూలై వరకు ఎండ వేడిమి పెరగడంతో కుక్కలకు మంచినీళ్లు, సరైన ఆహారం దొరక్క ఆ బాధలో, కుళ్లిన మాంసం తినడంతో ప్రజలను ఎక్కువగా కరుస్తుంటాయి. కుక్క కరిచిన వారు వెంటనే అదే రోజు ఆ తర్వాత 3, 7, 14, 28, 90వ రోజు మొత్తం ఆరు డోసులు, ఆరు నెలలకు మరో డోసు టీకా వేసుకుంటే ఎలాంటి ప్రాణాపాయం ఉండదు.

మాంసం వ్యర్థాలు రోడ్ల వెంట వేస్తే షాపులు సీజ్ చేస్తాం


సి. శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, మోత్కూరు



కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలతో నివారణ చర్యలు తీసుకుంటున్నాం. కుక్కల పట్ల పాఠశాలల్లో పిల్లలకు, పట్టణంలో పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తాం. కుక్కల దాహార్తి తీర్చడానికి అక్కడక్కడ నీటి తొట్లు ఏర్పాటు చేస్తాం. చికెన్, మటన్ దుకాణాదారులు మాంసం వ్యర్థాలు రోడ్ల వెంట, ఇతర బహిరంగ ప్రదేశాల్లో వేస్తే షాపులు సీజ్ చేస్తాం. మాంసం వ్యర్థాలను మున్సిపాలిటీ స్వచ్ఛ ఆటోల్లో వేయాలి.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్



మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన గిలకత్తుల అయోధ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం గౌడ సంఘం గ్రామ అధ్యక్షులు తాడూరి సైదులు గౌడ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తండు రేణుక శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చిత్తలూరి నారాయణ గౌడ్,బుచ్చయ్య గౌడ్, శ్రీహరి పరమేశ, వెంకటనారాయణ, నాగరాజు, యాదగిరి, సైదులు, రమేష్, మహేష్, శ్రీనివాస్, లింగయ్య, వెంకన్న, శేఖర్, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సూర్యాపేట పట్టణంలోని శ్రీమేధా జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు పాఠశాల విద్యార్థులకు గురువారం ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో 42మంది, అనంతారం గ్రామంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థులు 13 మందికి, అన్నారం గ్రామంలో 18 మంది కి చీదెళ్ల గ్రామంలో ఏడుగురు, గాజులమల్కాపురంలో 17 మంది, భక్తాలాపురంలో ఏడుగురు విద్యార్థులకు గురువారం ప్యాడ్లు, పెన్నులు ఆ కాలజ్ కరస్పాండెంట్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చివరి పరీక్షల్లో బాగా చదువుకొని పరీక్షలు రాసి చదివిన పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. తమ కాలేజ్ లో ఇంటర్ విద్యను అత్యంత నాణ్యత ప్రమాణాలతో అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సీసీ రోడ్ల నిర్మాణంతోనే గ్రామాలాభివృద్ధి

నవతెలంగాణ-మర్రిగూడ

అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతోనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని నల్లగొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మర్రిగూడ మండలం ఖుదాబక్షపల్లీ గ్రామంలో 50 లక్షల ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో ప్రారంభిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పల్లె నుంచి పట్న వరకు అభివృద్ధి శరవేగంగా ముందుకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్‌నాయక్, ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మ గిరేష్, వార్డు సభ్యులు కారింగు నరసింహ, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పందుల పాండుగౌడ్, శేఖర్, సైదులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దూద్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఆసరా పింఛన్ల పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నేటి నుండి ఈనెల 28 వరకు పోస్టల్‌శాఖ ద్వారా ఆసరా పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు డీఆర్‌డీఓ పీడీ కాలిందిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు సూచించిన గడువులోగా తమ పింఛన్లను పొందాలని పేర్కొన్నారు. పింఛన్దారులు ఆసరా పింఛన్లను నేరుగా పోస్టల్‌శాఖ ద్వారా పొందాలని, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని తెలిపారు. పింఛన్ పొందే సమయంలో ఎటువంటి సొమ్మును చెల్లించవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. కొత్తగా పింఛన్ మంజూరైన పింఛన్‌దారుల పేరు వేర్వేరు మున్సిపాలిటీలు, మండలాలలో నమోదైన వాటిని సరి చేశారని సంబంధిత పింఛన్దారులు వారి సొంత ప్రాంతాలలో పింఛను పొందాలని తెలిపారు.

స్కావెంజర్ నియామకం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో స్కావెంజర్‌ను నియమించడం పట్ల గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ పోలేపల్లి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి సంతోషం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, కమిషనర్ మందడి రామదుర్గారెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని స్కావెంజర్ నియామకానికి కృషి చేశారు. వారికి చైర్మెన్, హెచ్‌ఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ చైర్మెన్ పోలేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలల్లో స్కావెంజర్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

'వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి'

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పురపాలక సంఘం పరిధిలో 2022- 23 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి ఆస్తి పన్ను, నీటి పన్నులు 100శాతం వసూలు చేయాలని ప్రత్యేక అధికారి, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రామేశ్వర్ అన్నారు. గురువారం స్థానిక పురపాల సంఘంలో జరిగిన సమీక్ష సమావేశంలో మున్సిపల్ సిబ్బందికి సూచించారు. అనంతరం పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. అదేవిధంగా కంటి వెలుగు కార్యక్రమం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మేనేజర్ ప్రశాంతి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ జాఫర్ అలీ, రెవెన్యూ అధికారులు నరేష్, రమేష్, బిల్‌కలెక్టర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బుద్ధవనం సందర్శించిన ఏపీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

బుద్ధవనం సందర్శన తనకు ఒక గొప్ప అనుభూతినిచ్చిందని, పచ్చటి ప్రకృతి చుట్టూ జలాశయంలో ప్రశాంతత వాతావరణంతో ఆహ్లాదాన్ని కలిగించిందని ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ ద్వారక తిరుమలరావు అన్నారు. నాగార్జునసాగర్‌లోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బౌద్ధ వారసత్వ కేంద్రం దేశ, విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుందని బుధవానాన్ని గురువారం సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. బుద్ధవనంలోని వివిధ విభాగాలతో పాటు మహా స్తూపం చుట్టూ అమర్చిన బౌద్ధ శిల్పాలు, స్థూపం లోపల ఆకాశ దృశ్యం ఆయనకు ఎంతగానో ఆకట్టుకున్నాయని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య తెలిపారు. బుద్ధవనం సిబ్బంది ద్వారక తిరుమలరావుకు సాదరంగా ఘనంగా స్వాగతం పలికారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ

నవతెలంగాణ-చండూర్

గట్టుప్పల మండలంలోని తేరటుపల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు శిబిరాన్ని గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీటీసీ గొరిగే సత్తయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ గౌడ్,పీఎంఓ రాంబాబు, డీపీఓ రజిత, ఏఎన్‌ఎంలు సుకన్య, ప్రేమలత, ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి కందికంటి సైదులుకు గురువారం బీఆర్ఎస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపన ఉండి కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించని వారు తనను సంప్రదిస్తే వారికి ఆర్థికంగా చేయూతనందించి ప్రభుత్వ ఉద్యోగం సాధించేలా తన వంతు ఆర్థిక సాయ, సహకారాలు అందజేస్తానన్నారు. ఆయన వెంట బీజీఆర్ సైన్యం ప్రతినిధులు ఉన్నారు.

ప్రభుత్వం గ్రామాలాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమంలో భాగంగా మండలంలోని పడమటి తండా, పుట్టం గండి గ్రామ పంచాయతీలలో రూ.40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ అందిస్తు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వై.వల్లపరెడ్డి, తహసీల్దారు ఆంజనేయులు, మండలాభివృద్ధి అధికారి వీ.మోహన్‌రెడ్డి, ఎంఈఓ తరి రాము, సర్పంచులు ఆర్.ప్రేమలత జబ్బర్ నాయక్, ఆర్.భీమా నాయక్, కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, ఎడమ వెంకటయ్య, శీలం శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ ఆర్.సుజాత, బీఆర్ఎస్ నాయకులు కిషన్‌నాయక్, ఎ.నర్సింహ్మ, పరమేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కూలి చేసిన చేతికి...డాక్టరేట్ పట్టా...

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



గ్రామీణ ప్రాంతంలో విద్యనభ్యసించి ఉన్నత చదువుల కోసం కూలిచేసి పట్టుదలతో విద్యను అభ్యసించి డాక్టర్ పట్టాను మండల పరిధిలోని ఏనుగుల దొరి గ్రామా వాసి అందుకున్నారు. ఏనుగుల దొరి గ్రామానికి చెందిన మహేశ్వరం శోభన్‌బాబు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో సోషియాలజీ (సామాజిక శాస్త్రం)ఎం ఎ పూర్తి చేసి 'రోల్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ స్కీం ఎన్ హాన్స్మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ హెల్త్ స్టేటస్ ' అంశం పై పరిశోధన చేసినందుకు గాను ఆయనకు పీ హెచ్ డి పట్టా (డాక్టరేట్) ను అందజేసింది. మహేశ్వరం నరసింహ, ముత్తమ్మ లకు మూడో సంతానం గా జన్మించిన ఆయన స్వగ్రామము అయి న ఏనుగుల దొరి గ్రామంలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించారు. 6 నుంచి 10వ తరగతి వరకు నార్కట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ,ఇంటర్మీడియట్ ఎ ఎంఆర్ జూనియర్ కళాశాల నార్కట్ పల్లి లో చదివారు. నల్లగొండలోని నాగార్జున డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల లో ఎం ఏ సోషియాలజీ(సామాజిక శాస్త్రం) పూర్తి చేసి ప్రో.రాములు పర్యవేక్షణలో పరిశోధన చేసి, గ్రంధాన్ని సమర్పించారు.

చిన్న నాటి నుంచి...

చదువు కోవడానికి ఆర్థిక పరిస్థితులు సహకరించకుంటే చిన్న నాటి నుంచి కూలి పనులు చేస్తూ చదువును కొనసాగించారు. ప్రాథమిక విద్య సమయంలో తన గ్రామానికి చెరువలో ఉన్న రాశి కంపెనీలో పనిచేశాడు. డిగ్రీ చేసే సమయంలో నల్లగొండ లోని బార్ అండ్ రెస్టరెంట్లో వెయిటర్ గా పని చేస్తూ డిగ్రీ పూర్తి చేశారు. ఎం ఏ చేసే సమయంలో స్వచ్ఛంద సంస్థలో సర్వే లు చేస్తూ వచ్చిన దానితో ఉన్నత విద్య పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తన పరిశోధనకు గైడ్ ప్రొఫేసర్ రాములు తోడ్పాటు అందించగా తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, సిఐ శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో పూర్తి చేసినట్లువారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అండగా ఉన్న జీవిత సహచరని గీత, కుమారుడు రణధీర్, కుటుంబ సభ్యులు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రో. గణేష్ స్నేహితుడు సంగెం ఉపేందర్, గిరిధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

భూమిని అక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పాత జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సర్వేనెంబర్ 89 దండకుంటలో ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించిన ప్రయివేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం అక్రమను గురైన స్థలంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి మాట్లాడుతూ దండకుంటలో సుమారు 700 గజాల విలువైన ప్రభుత్వ భూమిని ప్రయివేట్ వ్యక్తులు రాత్రికి రాత్రే ఆక్రమించారన్నారు. ఆక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో మున్సిపాలిటీ పరిధిలో ఇల్లు లేని నిరుపేదలతో పక్కా నివాసాలు ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ జిల్లా సర్వేయర్ 89 సర్వేనెంబర్‌లోని భూమి ప్రభుత్వ భూమి అని తేల్చి చెట్లు నాటిన తర్వాత రాత్రికి రాత్రే ప్రియివేటు భూమి ఏ విధంగా అవుతుందో జిల్లా కలెక్టర్ తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు నేరేడు లింగయ్య, దుర్గం జలంధర్, మాజీ సైదులు, కప్పల రాకేష్, మహేశ్వరం సుధాకర్, గ్యార శేఖర్, మహేశ్వరం ప్రభాకర్, దుర్గం ఉపేందర్, చలకాని యాదయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన 36,000 చెక్కును లబ్ధిదారులు ఎం.రమాదేవికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి గురువారం అందజేశారు. వీరితో పాటు నందికొండ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి భూష రాజుల కృష్ణయ్య, 5వార్డు అధ్యక్షుడు బండి చెన్నకేశవులు, సిరికొండ మధు, ఒకటవ అధ్యక్షుడు శీలం వెంకటయ్య, లాలు , రాకేష్, లక్ష్మణ్, విజయ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన లబ్ధిదారుడు మునికుమార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ 45 వేల రూపాయల చెక్కును గురువారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కృషితో చెక్కు మంజూరైనట్టు తెలిపారు.



ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ విశాక్‌కు అభినందన

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

స్తానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఎన్‌ఎస్ఎస్ వాలంటీర్ జీ.విశాక్ పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్ వైయన్ కళాశాల జరగబోయే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ క్యాంపుకు ఎంపిక కావడంతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బిక్షమయ్య అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్‌ఎస్ఎస్ వాలంటీర్స్ తమ ప్రతిభను నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుల ద్వారా వెలికి తీయాలని, వచ్చిన అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. తమ విద్యార్థి ప్రతిభను గుర్తించి ఎంపిక చేసిన ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పీ.మద్దిలేటికి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ తుమ్మ కృష్ణారావు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సీహెచ్.గోపాలరెడ్డికి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅకాడమిక్ కో ఆర్డినేటర్ వెంకటరమణ, ఐక్యుఏసి కోఆర్డినేటర్ రాంరెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ కోటయ్య, టీఎస్ కేసి కోఆర్డినేటర్ సునంద, సిబ్బంది, విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



చేనేత కార్మికులకు సీల్క్ వైండింగ్ అందజేత

నవతెలంగాణ-చండూర్

ఘట్టుప్పల మండలంలోని రైతు వేదికలో గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా చేనేత కార్మికులకు పది కుటుంబలకు నూలు తిప్పే యంత్రాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్ తన స్వంత నిధులతో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి విద్యాసాగర్ మాట్లాడుతూ తన శక్తి మేరకు నేతన్నలకు అండగా ఉంటానని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుండి వైన్డింగ్ మిషన్ అందేలా కృషీ చెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జౌళిశాఖ అధికారి ఆర్డీడి వెంకటేశం, సర్పంచ్ ఇడం రోజా, బీఅర్ఎస్ మండల అధ్యక్షుడు ఇడం కైలాసం, మాజీ సర్పంచ్ ఫారెడ్డి ముత్తి రెడ్డి, మాధగని వెంకటేష్ గౌడ్, కర్నాటి అబ్బయ్య, మాదగాని రామశాంకర్, చరిపల్లి రమేష్ నేత,పెదగాని రాఘవేంద్ర, అందే రాము, చరిపల్లి నగేష్, కర్నాటి రవీందర్, ఇడం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పర్యటన

నవతెలంగాణ-డిండి

దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్రకుమార్ డిండి మండలంలో శుక్రవారం పర్యటిస్తున్నారని డిండి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు దాసరి నెమలిపూర్ గ్రామంలో లక్ష్మీ వేంకటేశ్వరస్వామి 36వ బ్రహ్మోత్సవాలలో భాగంగా పద్మావతి శ్రీనివాసుల కళ్యాణోత్సవంలో పాల్గొంటున్నట్టు పేర్కొన్నారు. అనంతరం యంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం ద్వారా నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి డిండి మండల ఎంపీపీ, జడ్పీటీసీ, పిఎసిఎస్ చైర్మన్ లు, ఎంపీటీసీలు, కో -ఆప్షన్ మెంబర్లు, సర్పంచులు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఉప సర్పంచ్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, గ్రామ రైతు బంధు అధ్యక్షులు, మండల, గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ముగిసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణ

- 48 వార్డులకుగాను 12,436 దరఖాస్తులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణ గురువారం ముగిసింది పట్టణంలోని 48 వార్డుల గాను 12,436 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీవో చెన్నయ్య తెలిపారు. ఈనెల 19న ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ఐదు రోజులు పాటు కొనసాగి గురువారం ముగిసినట్టు తెలిపారు. వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నామని అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విచారణ అధికారులు బాధ్యతాయుతంగా విచారణ జరపాలని సూచించారు.



'ఉద్దీపన ద్వారా ఉచిత ఆంగ్ల విద్య'

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉద్దీపన ద్వారా ఉచిత ఆంగ్ల విద్యను అందిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశ అన్నారు. గురువారం వట్టిమర్తి గ్రామంలో ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా విద్యను అందిస్తున్న వాల్లంటీర్లకు, ఆయమ్మకు ఉపకార వేతనంగా 2 లక్షల 60 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా రంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకే ఉద్దీపన ఫౌండేషన్‌తో ఇంగ్లీష్ మీడియాం విద్యతో పాటు మౌలిక సదుపాయాల కోసం తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, స్థానిక సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి, సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఎస్ఎంసి చైర్మన్ మేడి వీరస్వామి, వట్టిమర్తి జేఏసీ చైర్మన్ డాక్టర్ రాచమల్ల శ్యాంసుందర్, పాలకవర్గ సభ్యులు,ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

27న మున్సిపల్ సాధారణ సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 27న ఉదయం 11 గంటలకు మునిసిపల్ సాధారణ సమావేశాన్ని మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకవర్గ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం బండకింది తండా అంగన్వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ హాజరై బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, పౌష్టికాహారం, పరిశుభ్రత, టీకాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుగుణ గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



మాడుగులపల్లి : మండలంలోని కల్వలపాలెం గ్రామం అంగన్వాడీ కేంద్రంలో చిట్యాల సైదులు మమత దంపతుల కుమారుడు చిట్యాల వేదాన్స్‌కు అంగన్వాడీ టీచర్ కల్పన ఆధ్వర్యంలో అన్న ప్రాసన కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానయ్య, అంగన్వాడీ సిబ్బంది నవ్య, మహిళలు అండాలు, శివాని, లక్ష్మి ముత్తమ్మ, గంగమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐడియల్ ఫ్యాక్టరీలో పేలుడు

- ఒకరు మృతి, ఇద్దరికీ గాయాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కెట్‌పల్లి మండలం గోపాలపల్లి గ్రామ శివారులోని ఐడియల్ ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు గురువారంపేలుడు సంభవించి ఒకరు మృతి చెందగా ఇద్దరికీ గాయాలైన సంఘటన జరిగింది. స్థానిక ఎస్సై రామకృష్ణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం...గోపాలపల్లి గ్రామ శివారులోని ఐడియల్ ఫ్యాక్టరీ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం కాంట్రాక్టు వర్క్ తీసుకొని గోడ నిర్మించుటకు కంపెనీ నుండి సైట్ ఇంజనీర్ అయిన కోటగిరి సాయిలుని నియమించారు. గత 15 రోజుల నుండి పని జరుగుతుండగా గురువారం గోడం నిర్మించుటకు ఫ్రీ క్యాస్ట్ ప్యానెల్ నిర్మించుటకు డ్రిల్లింగ్ ట్రాక్టర్‌తో డ్రిల్ చేస్తుండగా సుమారు ఉదయం 11 గంటల 45 నిమిషాల సమయంలో పేలుడు సంభవించింది. అక్కడే ఉన్న ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్‌తో డ్రిల్లింగ్ చేస్తుండంగా సైట్ ఇంజనీరు సాయిలు అక్కడే ఉండి లేబర్ అయిన బండారు పరమేశ్‌తో డ్రిల్లింగ్ చేయిస్తుండంగా వచ్చే మట్టిని తీయిస్తుండగా అకస్మాత్తుగా ఆ ప్రదేశంలో పేలుడు సంభవించింది. దీంతో డ్రిల్లింగ్ వద్ద ఉన్న సైట్ ఇంజనీర్ కోటగిరి సాయిలు (29) లేబర్ బండారు పరమేష్ వారికి ఆ పేలుడు వల్ల బలమైన గాయాలయ్యాయి. ట్రాక్టర్ డ్రైవర్ షేక్ సయ్యద్‌కు కంట్లో మట్టిపడింది. వెంటనే రోబోమాటిక్ కంపనీ సూపర్వైజర్ వెంకటరమణ, ఐడియల్ కంపెనీ యాజమాన్యం కలసి వారిని చికిత్స నిమిత్తం సాయి సంజీవని హాస్పిటల్ హైదరాబాద్‌కు తరలించగ సైట్ ఇంజనీర్ కోటగిరి సాయిలు మరణించాడు. డ్రైవరు సయ్యద్, లేబర్ అయిన బండారు పరమేష్ చికిత్స పొందుతున్నారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పబ్బ రాఘవేందర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు ఈ ప్రమాదంపై విచారణ జరిపి చర్య తీసుకుంటున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.



దేవతలకు పూర్వవైభవం తీసుకురావాలి

- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గ్రామాలన్నీ సుభిక్షంగా ఉండాలంటే గ్రామదేవతల గుళ్లకు పూర్వ వైభవాన్ని సంతరించాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని మారెమ్మ ముత్యాలమ్మ గుళ్ళకు శంకుని ప్రతిష్టాపించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో గ్రామ శివారులో పురాతన గుళ్లను తొలగించి నూతన గుడిని నిర్మాణానికి పనులు చేపట్టడం శుభపరిణామని పేర్కొన్నారు. గ్రామస్తులు కలిసికట్టుగా ఉండి పనులు చేయడం హార్షనీయమని అన్నారు. గుండ్ల నిర్మాణాలకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూరిమెట్ల స్రవంతి వెంకన్న, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాధవ, ఎడవెల్లి ఎంపీటీసీ బొక్క భూపాల్ రెడ్డి, కనకమ్మ, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ అచ్చాలు, సట్టు సత్తయ్య, కొండల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు

మండల కేంద్రంలోని పెద్ద చెరువు పైన పునర్నిర్మానం చేస్తున్న కట్ట మైసమ్మ దేవాలయానికి శంకుస్థాపన కార్యక్రమంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొండ్లయి సర్పంచ్ బింగి కొండయ్య, కొరివి శివరాం, జనీగే కనకయ్య , ముంత వెంకన్న పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు బహుకరణ

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని పాములపహాడ్ గ్రామానికి చెందిన కోలాడి జానకమ్మ కుమార్తె అనిత వివాహానికి గ్రామ సర్పంచ్ లక్ష్మీ నరేందర్‌రెడ్డి గురువారం పెళ్ళి కానుకగా ఐదు వేయిల పదహార్ల విలువగల పట్టు వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు, వార్డ్ మెంబెర్ ఆల్గునూరి ఈదయ్య, కుర్రి సతీష్, మాజీ సర్పంచ్ చింతచర్ల జానయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నారాయణ రామిరెడ్డి, ఏర్పుల మధుసూదన్, కుర్రి మల్లేష్, గురువయ్య, అర్జున్, మామిడి సైదులు, నాగయ్య,డీ సైదులు, నర్సయ్య, దేవయ్య, మల్లయ్య తదితులు పాల్గొన్నారు.



మండలాభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మీ అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యలయంలో మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకంలో పని చేస్తున్న టీఏలు, ఎఫ్ఏలతో నిర్వహించిన సమావేఏశంలో ఆమె మాట్లాడుతూ డైలీ లేబర్ కార్మికులను తీసుకొచ్చి పనులు చేయించి మండలంను ప్రగతి పదంలో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమములో ఏపీఓ పగిడిమర్రి శిరీష, జూనియర్ అసిస్టెంట్ పోషయ్య, టైపిస్ట్ ఫెరోజ్, టీఏలు రేణుకా, కళావతి, రాజేశ్వరి, అండాలు, పురుషోత్తమ్, పంచాయతి ఆపరేటర్లు నాగేంద్ర చారి, పృధ్వీతేజ, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



కోట మైసమ్మ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-చండూర్

చండూరు మున్సిపాలిటీలో పురపాలక చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న కోట మైసమ్మ ఆలయ పునర్నిర్మాణ, విగ్రహా దాత నిర్వహించిన కోటమైసమ్మ చతుర్ద ఘనంగా కోట మైసమ్మ బ్రమోత్సవాలు గురువారం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎత్తపు మధుసూదన్ రావు,గంజి వెంకటేశం,కొంపల్లి వెంకటేశం,పోలె లోకేష్ ,దొంతరగొని వెంకట్ ముదిరాజ్, సోము రవి కుమార్, కారింగు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



'కళాశాల అభివృద్ధికి కృషి'

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

స్థానిక కేఎన్ఎం డిగ్రీ కళాశాల అభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతనంగా నియామకమైన ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కళాశాల సమస్యలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కోదాడరూరల్

మనస్థాపానికి గురై కోదాడ పెద్ద చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...పట్టణంలోని కటకమ్మగూడెం రోడ్డులో నివాసముంటున్న వంటి కొమ్ము రాజారెడ్డి(46) లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఇదే క్రమంలో గత కొన్ని నెలల క్రితం యాక్సిడెంట్ కావడంతో అనారోగ్య సమస్యలు ఏర్పడ్డాయి. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి సోదరుడు లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునే దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. చెరువులో మృతదేహం తేలియాడుతూ ఉండే దృశ్యాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటన స్థలం వద్దకు చేరుకున్నారు. దేహాన్ని తీసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫైర్ స్టేషన్ వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తున్న భూక్య శివాజీ చెరువులకు దిగి మృతదేహాన్ని బయటికి తీసుకువచ్చి మానవత్వం చాటుకున్నారు.



మాణిక్ రెడ్డికి ఒకటవ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్



నవతెలంగాణ -రామన్నపేట

మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ టీఎస్ యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్న మాణిక్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని మునిపంపుల, దుబ్బాక, రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలల్లో విరామ సమయాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఉద్యమాలు చేస్తున్న, సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థికి ఉపాధ్యాయుల నుంచి మంచి మద్దతు లభిస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా కార్యదర్శి మట్టా రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

తోటి లారీ డ్రైవర్ ప్రమాదంలో చనిపోయాడు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన గంగనబోయిన ఐలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. గ్రామంలోని లారీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుటుంబానికి రూ.65,800 లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు పిసాటి జంగారెడ్డి, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె లింగస్వామి, బద్దం కృష్ణ, బద్దం సోమయ్య, బద్దం రాజు, ఉయ్యాల లింగస్వామి, గంగనబోయిన శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

గౌటే లక్ష్మణ్ కుమారుడి వివాహానికి హాజరైన ప్రభుత్వ విప్

నవ తెలంగాణ- రాజాపేట

మండల కేంద్రానికి చెందిన రైతు సమన్వ సమితి మండల కన్వీనర్ గౌటే లక్ష్మణ్ కుమారుని వివాహం ఉప్పల్లోని బొమ్మక్ శాంతమ్మ గార్డెన్లో జరిగిన వివాహ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత గురువారం హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎస్సి సెల్ నాయకులు కరాటే బాలు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు, వీరిద్దరి పేర్లు ఆడ్ చేయగలరు దయచేసిమదర్ డైరీ డైరెక్టర్ చింతలపూడి వెంకటరామిరెడ్డి పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాకల్లా ఉపేందర్,రామచంద్రారెడ్డి ,బీఆర్ఎస్ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్ ,రాపోలు లక్ష్మారెడ్డి ,ఠాగూర్ ధర్మేందర్ సింగ్ ,బక్కయ్య కూతురు లింగం, చీర మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు చేయడం అప్రాజస్వామికం

నవతెలంగాణ -ఆలేరురూరల్

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలమ్మకు తెలంగాణ రాష్ట్రంలో ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యార నరేష్ అన్నారు..గురువారం మండల కేంద్రంలోని మండల కమిటీ ఆధ్వర్యంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం మోట కొండూరు మండలం ప్రధాన కార్యదర్శి సీసా సురేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మడుగుల రాజకుమారును మండల యువజన విభాగం అధ్యక్షుడిగా నియమించారు .వారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మోట కొండూరు మండల అధ్యక్షుడు దండు మహేందర్ ,మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు జెనిమియా, మండల యూత్ కార్యదర్శి కొంపెల్లి సందీప్ ,శ్రీరాములు, నవీన్ ,కృష్ణ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని లక్ష్మీ తండ గ్రామంలో మంగళవారం ఇటుక బట్టీలో జరుగుతున్న అన్యాయాన్ని, ఒరిస్సా కార్మికులను బానిసలాగా పనిచేస్తున్నారని న్యూస్ కవరేజ్ లో వెళ్లిన రిపోర్టర్ ను ఇటుక బట్టి యజమానుల దాడి చేయడాన్ని నిరసిస్తూ జర్నలిస్టులు గురువారం తహసీల్దార్ పద్మ సుందరికి ,స్థానిక ఎస్సై వెంకన్న కి వినతిపత్రాలు అందజేశారు. , జర్నలిస్ట్‌కు మండల ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, పున్నమ్మ ,లక్ష్మయ్య, యాదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఏల్లబోయిన శ్రీహరి, జూపల్లి బాలకృష్ణ, పోలగోని కరుణాకర్ గౌడ్, భూపాల్ ,ఈట బోయిన బాలకృష్ణ, గుదే బాలరాజ్ ,నిమ్మ వెంకట నరసింహారెడ్డి, ఇప్పలపల్లి నరేందర్ పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సూచనలను పాటించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఉపాధ్యాయుల సూచనలను విద్యార్థులను నిరంతరం పాటించాలని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ప్రమేళా సత్పతి ప్రవేశపెట్టిన స్నేహిత ఫేస్-2 కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ ఉపాధ్యాయుల సూచనలను విద్యార్థులు పాటించడం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ మాధవి వెంకటేష్, మండల వ్యవసాయ అధికారిని పద్మజ, ఉమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ దరఖాస్తులకు విశేష స్పందన

బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండురి కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ ఆన్‌లైన్ దరఖాస్తులకు విశేష స్పందన లభిస్తుందని జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండురి కృపాకర్ తెలిపారు.పట్టణంలోని 45వ వార్డులో ఏర్పాటుచేసిన ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ ఆన్‌లైన్ ఉచిత దరఖాస్తు శిబిరం గురువారం తో మూడవరోజు కు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ ఆన్‌లైన్ 1200 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. గురువారంతో 2000 మంది ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ కు దరఖాస్తు చేసుకోనున్నట్లు తెలిపారు.45 వార్డ్ లో చేసే ప్రతి సేవా కార్యక్రమం మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో ముందుకెళ్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భవ ఆన్లైన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో కార్మికుల కోసం ఈశ్రామ్ కార్డ్ ఆన్ లైన్ ప్రక్రియ శిబిరం ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూకల వెంకట్ రెడ్డి, సయ్యద్ సలీం, గుడిపూడి వెంకటేశ్వరరావు, సూదిని చంద్రశేఖర్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, తీరటపల్లి సతీష్, బజ్జూరి శ్రీనివాస్, బెజగం ఫణి, ఉల్లి రామాచారి, కుక్కడపు సాలయ్య, బిక్షం, సందీప్, వెంకటేష్, కళ్యాణ్, ఎండి ఇస్మాయిల్, ఆరోగ్యం మిత్ర రమణ, డేటా ఎంట్రీ ఆపరేటర్లు జగదీష్ ,భూతరాజు మధు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు..

ఆటోమెటిక్ స్టార్టర్లను తీసే ఆలోచన అసంబద్ధమైనది

నవతెలంగాణ -నేరేడుచర్ల

రైతులకు సంబంధించిన వ్యవసాయ మోటార్లకు ఉన్న ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన విధానం అసంబద్ధమైనదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగిస్తే రైతులు రేయింబవళు పొలాల దగ్గరే కాపలా ఉండాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఇలాంటి పరిస్థితి తే ఉండేదని రాత్రి వేళల్లో మోటార్లు వేసేందుకు వెళ్లి అనేక మంది రైతులు విద్యుత్తు షాక్ తో చనిపోయారని, అలాగే విషపురుగులు కూడా రాత్రిపూట సంచరిస్తుంటాయని అది కూడా ప్రమాదకరమైన విషయమే అన్నారు. రైతాంగానికి ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 12 గంటల పాటు ఏకాదాటిగా కరెంటు ఇస్తే సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దళిపాళ్ల ధనుంజయ నాయుడు జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, ఆ పార్టీ మండల కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి గోరుగంతం శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర, దుర్గామహేశ్వర, శివాలయాల నిర్మాణం జరుగుతుండగా మునగాల మండలం రామసముద్రం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమపంగు సైదులు-సుధా దంపతులు సోమపంగు లక్ష్మి వెంకయ్యల జ్ఞాపకార్థం దేవాలయ నిర్మాణానికి రూ.1,50,116 విరాళంగా సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భమున సోమపంగు సైదులు దేవాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకారం అందించి దేవాలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భముగా దేవాలయ కమిటీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఐశ్వర్య, అఖిల, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సోమయ్య, ఎరకలి సైదులు, దేవాలయ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను పెంచుదాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

నవతెలంగాణ- చివ్వేంల

మొక్కలను పెంచుదాం,పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఎంపీవో గోపి,సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో అవెన్యూ ప్లాంటేషన్ కు గ్రామపంచాయతీ ట్యాంకర్ తో నీళు పోయి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిద్దామని సూచించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి రజిని, అంజి రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

గొర్రెలకు నటల నివారణా మందులు

నవతెలంగాణ -భువనగిరి రూరల్



మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఎంపీటీసీ ల సంఘం జిల్లా అధ్యక్షురాలు (సిపిఎం నాయకులు) గూనుగుంట్ల కల్పనా శ్రీనివాస్ గొర్రెలకు నట్టల నివారణా మందులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలకు నట్టల మందులు వేయటం వాటి ఎదుగుదలకు చాల ఉపయోగ పడుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రత్యుష , గ్రామ ఉప సర్పంచ్ మైలారం వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి బట్టు స్వాతి, జూనియర్ వెటర్నరి అధికారి ఎం డి జాకిర్ బాబా, వార్డ్ మెంబెర్స్ గోగు శ్రీనివాస్, శ్రీరామ్ బాలకృష్ణ, మామిడాల శ్రీనివాస్, పిట్టల వెంకటేశం, గ్రామస్థులు కదురు జంగయ్య, కడారి కృష్ణ, కదురు మల్లేశం, శ్రీరామ్ అంజయ్య, ముంత లింగయ్యా పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో 2200 గొర్రెలు మేకలకు ఉచిత నట్టాల నివారణ మందులను గురువారం డాక్టర్ చైతన్య అందజేశారు . ఈ కార్యక్రమంలో గొర్ల కాపర్ల సంఘం అధ్యక్షుడు బాలయ్య, శ్రీనివాస్ ,మల్లేష్ ,సిద్ధమ్మ, ఐలయ్య, శ్రీనివాస్ ,రమ, వరలక్ష్మి, స్వామి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు..

బియ్యం పంపిణీ



నవతెలంగాణ- ఆలేరు టౌన్

:మండల కేంద్రంలోని9వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దార్ల లింగము, దర్ల రుక్కమ్మ , 12వ వార్డులో తోట చంద్రయ్యల కుటుంబాలను గురువారం బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో పరామర్శించారు. 50 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఏ.ఎజాస్, బాబా, ఆంజనేయులు, మఖద్ , విక్రమ్, బోడ మహేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

27న సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి

భువనగిరి రూరల్ : ఈ నెల 27న సంత్‌లాల్‌జయంతి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అధ్యక్షతన భువనగిరి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్టు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గానికి సంబంధిం చిన గిరిజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు హాజరుకావాలని కోరారు.

కొనసాగుతున్న మండల దీక్ష

రాజాపేట: మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం 198వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి మాజీ ఎంపీటీసీ బల్లకౌసల్య, కలకుట్లకొమురయ్య, చల్లురిచిన్నపోచయ్య , బండరిరాజు ,కటకంనగేష్ , కొన్నేపోచయ్య, పుల్లినవిన్ , గుర్రంసిద్దిరములు, కటకంగణేష్, లెల్లపాటినర్సిరెడ్డి , యస్.కె.హుసేన్, బొమ్మనరేశ్ మద్దతు తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి బుడి గే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ ,మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు, రామిండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

నవతెలంగాణ -తుంగతుర్తి

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని దేవునిగుట్టతండ సర్పంచ్ గుగులోత్ ఈరోజి అన్నారు.గురువారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సహకారంతో గ్రామానికి మంజూరైన రూ.5 లక్షలలో సిసి రోడ్డు పనుల నిర్మాణాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ మేరకు గ్రామాలకు దూరంగా ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి, అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ దేనని అన్నారు.గ్రామంలో అవసరమైనచోట సిసి రోడ్లు నిర్మించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నరేష్ ,పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.